ప్రతి నిత్యం తాజా వార్తలతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమీకరించే అంశాలను విశ్లేషిస్తూ ముస్తాబయి మీ ముంగిటకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక

సుఫల అక్షరం



తెలుగు దినపత్రిక సామాన్యుడి అస్త్రం

ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి

EDITOR & PUBLISHER: 9391690609, OFFICE: 7893003409.
aksharamtsnews@gmail.com .... www.aksharamtelugudaily.com

www.aksharamtelugudaily.com

RNI NO: TELTEL/2018/75419

సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

బస్సులపై రష్యా దాడి.. 33 మంది మృతి

02

క్రామటోర్స్క్‌లో రెండు ప్రయాణికుల బస్సులు ధ్వంసం

మరో 18 మందికి గాయాలు

ఘటనను ఖండించిన ఉక్రెయిన్ అధికారులు

FRIDAY 09TH OCTOMBER 2026 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 09 ISSUE : 204 COST : 3\- KHAMMAM, TELANGANA

శుక్రవారం 09 అక్టోబర్ , 2026 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 09 సంచిక :204 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJ-GIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

13 కోట్ల ఓట్లు ఏమయ్యాయి?

- ఓటర్ల జాబితాపై కేంద్రాన్ని నిలదీసిన రేవంత్ రెడ్డి
- ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం దేశవ్యాప్త పోరాటమని వ్యాఖ్య
- ఓటు హక్కుపై ప్రజల్లో ఉన్న సందేహాలకు సమాధానం చెప్పాలని డిమాండ్



న్యూఢిల్లీ, అక్టోబర్ 8

అక్షరం న్యూస్:

ఓటర్ల జాబితాలో కోట్ల సంఖ్యలో ఓట్లు తగ్గిపోయాయంటూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన ఆయన, దేశంలో జరుగుతున్న నిరసనలు కేవలం కాంగ్రెస్ పార్టీ లేదా రాజకీయ కూటములకు సంబంధించినవి కాదని, ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ కోసం జరుగుతున్న ప్రజా ఉద్యమమని పేర్కొన్నారు. దేశ ప్రజల ఓటు హక్కును కాపాడటమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ఓటు హక్కు అనేది ప్రజాస్వామ్యానికి ప్రాణాధారమని, దానిపై ఎలాంటి అనుమానాలకు తావులేకుండా కేంద్ర ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. భారత స్వాతంత్ర్యం కోసం మహాత్మా గాంధీ, నేతాజీ సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్ వంటి మహనీయులు తమ జీవితాలను అంకితం చేశారని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. స్వాతంత్ర్యం అనంతరం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా ప్రతి భారతీయుడికి సమాన ఓటు హక్కు కల్పించారని అన్నారు. పేద, ధనిక, గ్రామీణ, పట్టణ, కుల, మత భేదాలు లేకుండా ప్రతి పౌరుడికి ఓటు హక్కు లభించడం వల్లే ప్రజాస్వామ్యం బలపడిందని చెప్పారు. ప్రజలే తమకు నచ్చిన ప్రభుత్వాలను ఎన్నుకునే హక్కు పొందారని, ఆ హక్కును ఎట్టి పరిస్థితుల్లోనూ బలహీనపరచకూడదని పేర్కొన్నారు.దేశంలో జనాభా నిరంతరం పెరుగుతున్నప్పటికీ ఓటర్ల సంఖ్య తగ్గినట్లు కనిపించడం అనేక ప్రశ్నలకు దారితీస్తోందని రేవంత్ రెడ్డి అన్నారు. 2014లో సుమారు 81 కోట్ల మంది ఓటర్లు ఉండగా, 2019లో అది 91 కోట్లకు, 2024లో 97 కోట్లకు పెరిగిందని పేర్కొన్నారు. అయితే ప్రస్తుతం 13 కోట్ల ఓట్లు తగ్గిపోయాయనే పరిస్థితి ఎలా ఏర్పడిందని ప్రశ్నించారు. జనాభా 140 కోట్లకు చేరుకున్న సమయంలో ఓటర్ల సంఖ్య తగ్గిపోవడం వెనుక కారణాలు ఏమిటో దేశ ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల వ్యవస్థకు సంబంధించిన అధికారులు స్పష్టమైన సమాధానం ఇవ్వాల్సిన బాధ్యత ఉందన్నారు.ప్రజలను మతం, కులం, ప్రాంతం, భాష పేరుతో విభజిస్తూ రాజకీయ ప్రయోజనాలు పొందే ప్రయత్నాలు జరుగుతున్నాయని రేవంత్ రెడ్డి ఆరోపించారు. ప్రజాస్వామ్యంలో ప్రతి వర్గానికీ సమాన హక్కులు ఉండాలని, ఓటు హక్కు విషయంలో వివక్షకు తావులేకూడదని పేర్కొన్నారు.

టెక్ దిగ్గజాలకు ట్రంప్ పురస్కారాలు



2లో

- మస్క్, సత్య నాదెళ్ల సహా ప్రముఖులకు అవార్డులు
- వైట్‌హౌస్‌లో 'సైన్స్: ఎ న్యూ గోల్డెన్ ఏజ్' సదస్సు
- శాస్త్ర, సాంకేతిక రంగాల్లో విశేష సేవలకు గుర్తింపు

జీఎస్టీ అధికారుల అరెస్టు అధికారానికి కోత

అరెస్టు అధికారాన్ని రద్దు చేయాలని జీఎస్టీ మండలి నిర్ణయం

జీఎస్టీ కేసుల దర్యాప్తు పరిమితి రూ.5 కోట్లకు పెంపు

సాధారణ జరిమానా రూ.25 వేల నుంచి రూ.10 వేలకు తగ్గింపు

న్యూఢిల్లీ, అక్టోబర్ 8 అక్షరం న్యూస్:

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన 57వ జీఎస్టీ మండలి సమావేశం గురువారం జరిగింది. సమావేశంలో తీసుకున్న కీలక నిర్ణయాలను ఆమె మీడియాకు వెల్లడించారు. జీఎస్టీ అధికారులకు ఉన్న ప్రత్యేక అరెస్టు అధికారాలను రద్దు చేయాలన్న ప్రతిపాదనకు మండలి ఆమోదం తెలిపిందని చెప్పారు.

దర్యాప్తు పరిమితి పెంపు

జీఎస్టీ కింద చర్యలు తీసుకునేందుకు ఉన్న పరిమితిని రూ.కోటి నుంచి రూ.5 కోట్లకు పెంచినట్లు నిర్మలా సీతారామన్ తెలిపారు. ఇకపై రూ.5 కోట్ల వరకు ఉన్న కేసుల్లో దర్యాప్తు నిర్వహించేలా నిబంధనల్లో మార్పులు చేయనున్నట్లు వెల్లడించారు. ప్రతి కేసులోనూ శిక్ష విధింపు చట్ట పరిధిలోనే ఉంటుందని స్పష్టం చేశారు. సాధారణ జరిమానాను కూడా తగ్గించాలని మండలి నిర్ణయించినట్లు మంత్రి తెలిపారు. ప్రస్తుతం రూ.25 వేలుగా ఉన్న సాధారణ పెనాల్టీని రూ.10 వేలకు తగ్గించినట్లు చెప్పారు. పన్ను విధానంపై కమిటీసరైన ఇన్‌వాయిస్ కలిగి ఉన్న నిజమైన వినియోగదారులను ఎలా రక్షించాలన్న అంశంపై మండలిలో చర్చ జరిగినట్లు నిర్మలా సీతారామన్ తెలిపారు. ఇందుకోసం అధికారులతో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఈ కమిటీ మూడు నెలల పాటు అధ్యయనం చేసి, వచ్చే జీఎస్టీ మండలి సమావేశంలో తన సిఫారసులను సమర్పిస్తుందని వెల్లడించారు.జీఎస్టీ రేట్లలో మార్పులు ఇకపై ఏడాదికి ఒకసారి మాత్రమే ఉండేలా విధానాన్ని రూపొందించినట్లు మంత్రి తెలిపారు. పన్ను విధానం అమలులో స్థిరత్వం తీసుకురావడమే లక్ష్యంగా ఈ నిర్ణయాలు తీసుకున్నట్లు వివరించారు.



రాజ్‌భవన్ ముట్టడికి యత్నం

- మహేష్ కుమార్ గౌడ్ అరెస్టు
- పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌కు తరలింపు
- ఓటర్ల జాబితా అంశంపై కాంగ్రెస్ నిరసన
- కేంద్ర ప్రభుత్వంపై టీపీసీసీ చీఫ్ విమర్శలు



2లో

మహిళలకు సురక్షితమైన పని ప్రదేశాలు కల్పించాలి

పోష్ చట్టం అమలులో రాజీ లేదు.. ఫిర్యాదులపై వేగవంతమైన, పారదర్శక చర్యలు

అంతర్గత ఫిర్యాదుల కమిటీ పనితీరుపై సీపీ అంబర్ కిషోర్ ఝా సమీక్ష

జ్యోతినగర్, ఎన్టీపీసీ అక్టోబర్ 8 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:



కార్యాలయాల్లో మహిళలకు సురక్షితమైన, గౌరవప్రదమైన పని వాతావరణం కల్పించడమే లక్ష్యంగా పనిచేయాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సూచించారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని కార్యాలయాల్లో అంతర్గత ఫిర్యాదుల కమిటీ పనితీరు, విధులు, బాధ్యతలు, ఫిర్యాదుల పరిష్కార విధానాలపై గురువారం కమిషనరేట్ కార్యాలయంలో సీపీ అధ్యక్షతన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ కార్యాలయాల్లో మహిళలపై లైంగిక వేధింపుల నివారణ, నిషేధం, ఫిర్యాదుల పరిష్కారానికి సంబంధించిన లైంగిక వేధింపుల నిరోధక చట్టం2013ను సమర్థవంతంగా అమలు చేయాలని ఆదేశించారు. మహిళలు ఎలాంటి భయం, ఒత్తిడికి గురికాకుండా తమ సమస్యలను కమిటీ దృష్టికి తీసుకువచ్చేలా విశ్వసనీయమైన వాతావరణాన్ని కల్పించాల్సిన బాధ్యత కమిటీ సభ్యులపై ఉందన్నారు. అంతర్గత ఫిర్యాదుల కమిటీ అధ్యక్షురాలు, సభ్యులు తమ విధులు, బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ఫిర్యాదులను స్వీకరించడం, నమోదు చేయడం, నిబంధనల ప్రకారం విచారణ చేపట్టడం, నిర్ణీత గడువులో నివేదిక సమర్పించడం వంటి అంశాల్లో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా వ్యవహరించాలన్నారు. ఫిర్యాదుదారు, ప్రతివాది, సాక్షుల వివరాల గోప్యతను తప్పనిసరిగా కాపాడాలని, విచారణలో పారదర్శకతతో పాటు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. అంతర్గత ఫిర్యాదుల కమిటీకి సంబంధించిన రికార్డులు, పత్రాలను సక్రమంగా నిర్వహించాలని, కార్యాలయాల్లో కమిటీ వివరాలు, ఫిర్యాదు చేసే విధానాన్ని నోటీసు బోర్డులపై స్పష్టంగా ప్రదర్శించాలని సీపీ ఆదేశించారు. పోలీస్ సిబ్బంది, ఉద్యోగులకు పోష్ చట్టంపై నిరంతరం అవగాహన, చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. మహిళల గౌరవం, భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ కార్యాలయాల్లో ఎలాంటి లైంగిక వేధింపులకు తావులేని వాతావరణం కల్పించేందుకు ప్రతి ఒక్కరూ భాధ్యతాయుతంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. సమావేశంలో అంతర్గత ఫిర్యాదుల కమిటీ సభ్యుల విధులు, బాధ్యతలు, ఫిర్యాదుల స్వీకరణ, నమోదు, విచారణ విధానం, నిర్ణీత గడువులో నివేదిక సమర్పణ, గోప్యత పరిరక్షణ, ఉద్యోగులకు పోష్ చట్టంపై అవగాహన కార్యక్రమాల నిర్వహణ, విచారణకు సంబంధించిన రికార్డుల నిర్వహణ తదితర అంశాలను సమీక్షించారు. కమిషనరేట్ పరిధిలో చట్టాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేసేందుకు తీసుకోవాల్సిన తదుపరి చర్యలపై చర్చించారు. ఈ సమావేశంలో అదనపు డీసీపీ (అడ్మిన్) కె. శ్రీనివాస్, సీసీఆర్బీ ఇన్స్పెక్టర్ అనిల్, సీహెచ్. సంధ్య, బి. సూపరింటెండెంట్, సీపీఓ రామగుండం, బి. సత్యనారాయణ, మహిళా పోలీస్ స్టేషన్ శ్రీరాంపూర్ ఇన్స్పెక్టర్, వి. హైమ, షీ టీమ్ మంచిర్యాల ఎస్ఐ, ఎన్. ఒబులమ్మ, పీసీఆర్ రామగుండం ఎస్ఐ, పి. సరిత, సీఏఆర్ రామగుండం ఆర్ఎస్ఐ, కె. నవ్యకృష్ణ, భరోసా కేంద్రం పెద్దపల్లి న్యాయ సలహాదారు, ఎ. శ్రీలత, సఖి కేంద్రం మంచిర్యాల సెంటర్ అడ్మినిస్ట్రేటర్ తదితరులు పాల్గొన్నారు.

ఎండల తీవ్రత పాడి పశువుల పట్ల అప్రమత్తత అవసరం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ములకలపల్లి/ అక్టోబర్ 8/ అక్షరం న్యూస్:

ప్రస్తుతం ఎల్నినో ప్రభావంతో వర్షాలు ముఖం చాటేసి, భానుడి భగభగలతో ఎండలు మండుతున్న నేపథ్యంలో పాడి రైతులు తమ పశువుల సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలని ములకలపల్లి మండల పశువైద్యాధికారి డాక్టర్ పి. రామకృష్ణ పిలుపునిచ్చారు. మండల పరిధిలోని మాధారం గ్రామంలోని పలు పాడి క్షేత్రాలను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించి, వేసవి తాకిడి నుంచి మూగజీవాలను కాపాడుకోవడానికి రైతులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ, ఎండల తీవ్రత అధికంగా ఉన్నందున పశువులను మధ్యాహ్నం వేళల్లో బయటకు మేతకు పంపకూడదని, చల్లటి ఉదయం, సాయంత్రం సమయాల్లో మాత్రమే మేపాలని స్పష్టం చేశారు. ఎండ వేడిమికి పశువులు డీహైడ్రేషన్ బారిన పడకుండా పాకల వద్ద స్వచ్ఛమైన తాగునీటిని ఎల్లవేళలా అందుబాటులో ఉంచాలని సూచించారు. ముఖ్యంగా లేగదూడల సంరక్షణలో రైతులు మరింత అప్రమత్తంగా ఉండాలని, అవి నేలపై మట్టి నాకకుండా గమనిస్తూ ఉండాలని కోరారు. దూడలలో తెల్లపారుడు లక్షణాలు కనిపిస్తే అలసత్వం వహించకుండా వెంటనే స్థానిక పశువైద్యులను సంప్రదించి అవసరమైన చికిత్స అందించాలని రైతులకు విజ్ఞప్తి చేశారు.



మొదటిపేజీ తరువాయి

రాజ్‌భవన్ ముట్టడికి యత్నం

ఓటర్ల జాబితాలకు సంబంధించిన అంశాలపై కాంగ్రెస్ పార్టీ చేపట్టిన నిరసన కార్యక్రమం సందర్భంగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. రాజ్‌భవన్ ముట్టడికి పిలుపునిచ్చిన నేపథ్యంలో లోక్ భవన్ ప్రాంతంలో భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టం చేసిన పోలీసులు, మహేష్ కుమార్ గౌడ్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులను అదుపులోకి తీసుకుని పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన మహేష్ కుమార్ గౌడ్ కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థను బలహీనపరిచే విధంగా చర్యలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఓటర్ల జాబితాల నుంచి కోట్ల సంఖ్యలో ఓట్లు తొలగించబడ్డాయనే ఆరోపణలపై సమగ్ర విచారణ జరగాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడి ఓటు హక్కు అత్యంత విలువైనదని పేర్కొన్నారు.
ఓటర్ల జాబితాలకు సంబంధించిన అంశాలపై కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా ఉద్యమం కొనసాగిస్తోందని మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. ప్రజల ఓటు హక్కులను పరిరక్షించడం కోసం తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఎన్నికల వ్యవస్థపై ప్రజల్లో నెలకొన్న అనుమానాలను నివృత్తి చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని అన్నారు. ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన సంస్థలు పూర్తిస్థాయిలో స్వతంత్రంగా వ్యవహరించాలని ఆయన పేర్కొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి ఎన్నికల నిర్వహణలో పారదర్శకత, నిష్పాక్షికత అత్యంత అవసరమని అన్నారు. ఓటర్ల జాబితాల విషయంలో వస్తున్న ఆరోపణలపై సంబంధిత అధికారులు ప్రజలకు స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.
నిరసన కార్యక్రమం నేపథ్యంలో లోక్ భవన్, రాజ్‌భవన్ పరిసర ప్రాంతాల్లో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కాంగ్రెస్ కార్యకర్తలు రాజ్‌భవన్ వైపు వెళ్లకుండా అడ్డుకుని పలువురిని అదుపులోకి తీసుకున్నారు. పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ శాంతిభద్రతలకు భంగం కలగకుండా చర్యలు చేపట్టారు.

13 కోట్ల ఓట్లు ఏమయ్యాయి?

మొదటిపేజీ తరువాయి

ముఖ్యంగా దళితులు, గిరిజనులు, ఆదివాసీలు, మైనారిటీల ఓటు హక్కుల విషయంలో అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో బలహీన వర్గాల భాగస్వామ్యం అత్యంత కీలకమని, వారి హక్కులను కాపాడటం ప్రతి ప్రభుత్వ బాధ్యత అని తెలిపారు.దేశవ్యాప్తంగా జరుగుతున్న నిరసనలను కేవలం రాజకీయ కార్యక్రమాలుగా చూడరాదని రేవంత్ రెడ్డి అన్నారు. ప్రజల హక్కులు, రాజ్యాంగ విలువలు, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం వివిధ వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారని పేర్కొన్నారు. ప్రజల ఓటు హక్కుపై అనుమానాలు తలెత్తినప్పుడు వాటిని నివృత్తి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంటుందని చెప్పారు. ప్రజల్లో నెలకొన్న సందేహాలను తొలగించి ఎన్నికల ప్రక్రియపై విశ్వాసాన్ని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వాన్ని ఉద్దేశించి మాట్లాడిన రేవంత్ రెడ్డి, ఓటర్ల జాబితాకు సంబంధించిన అంశాలపై పూర్తి పారదర్శకత పాటించాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి ప్రతి ఓటు విలువైనదని, ఒక్క ఓటు కూడా అన్యాయంగా తొలగించబడకూడదని అన్నారు. దేశ ప్రజలకు స్పష్టమైన వివరణ ఇవ్వడంతో పాటు ఎన్నికల వ్యవస్థపై నమ్మకాన్ని పెంచే చర్యలు



చేపట్టాలని కోరారు. ప్రజల హక్కులు, రాజ్యాంగ పరిరక్షణ కోసం తమ పోరాటం కొనసాగుతుందని, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణలో వెనక్కి తగ్గబోమని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

మొదటిపేజీ తరువాయి

టెక్ దిగ్గజాలకు ట్రంప్ పురస్కారాలు

వాషింగ్టన్, అక్టోబర్ 8 అక్షరం న్యూస్:

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ దేశంలోని అత్యున్నత శాస్త్రీయ, సాంకేతిక పరిశోధనా పురస్కారాలను పలువురు ప్రముఖ టెక్ దిగ్గజాలకు వైట్‌హౌస్‌లో ప్రదానం చేయనున్నారు. ట్రంప్ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత జాతీయ శాస్త్ర, సాంకేతిక పురస్కారాలను అందజేయడం ఇదే తొలిసారి. వైట్‌హౌస్‌లో నిర్వహిస్తున్న 'సైన్స్: ఎ న్యూ గోల్డెన్ ఏజ్ సమిట్'లో ఈ అవార్డుల ప్రదానోత్సవం జరగనుంది.

మస్క్, హువాంగ్‌కు నేషనల్ మెడల్

నేషనల్ మెడల్ ఆఫ్ సైన్స్ పురస్కారానికి టెస్లా, స్పేస్‌ఎక్స్ అధినేత ఎలాన్ మస్క్, గూగుల్ సహ వ్యవస్థాపకుడు సెర్గీ బ్రిన్, ఎన్విడియా సీఈఓ జెన్సన్ హువాంగ్, ఏఎండీ సీఈఓ లిసా సు ఎంపికయ్యారు. శాస్త్ర, సాంకేతిక రంగాల్లో వారి సేవలను గుర్తిస్తూ ఈ అత్యున్నత పురస్కారాన్ని అందించనున్నారు.నేషనల్ మెడల్ ఆఫ్ టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్ అవార్డులకు మైక్రోసాఫ్ట్ సీఈఓ సత్య నాదెళ్ల, డెల్ టెక్నాలజీస్ సీఈఓ మైఖేల్ డెల్ ఎంపికయ్యారు. సాంకేతిక ఆవిష్కరణలు, పరిశోధనలకు చేసిన సేవలకు గుర్తింపుగా వీరికి ఈ పురస్కారాలు దక్కనున్నాయి.

ట్రంప్‌తో మస్క్ అనుబంధం

గతంలో ప్రభుత్వ సామర్థ్య విభాగం నుంచి మస్క్ వైదొలిగిన అనంతరం పన్నులు, బడ్జెట్ బిల్లుల అంశంపై ట్రంప్‌తో ఆయనకు విభేదాలు ఏర్పడ్డాయి. అయితే ఇటీవల మస్క్ మళ్లీ ట్రంప్ యంత్రాంగంతో కలిసి రక్షణ సాంకేతికతకు సంబంధించిన ప్రాజెక్టులో సలహాదారుగా వ్యవహరిస్తున్నట్లు సమాచారం.నేషనల్ మెడల్ ఆఫ్ సైన్స్‌తో ట్రంప్‌కు వ్యక్తిగత అనుబంధం కూడా ఉంది. ఆయన మేనమామ జాన్ జి. ట్రంప్ భౌతికశాస్త్రంలో చేసిన సేవలకు గుర్తింపుగా అప్పటి అధ్యక్షుడు రొనాల్డ్ రీగన్ చేతుల మీదుగా మరణానంతరం ఈ పురస్కారాన్ని అందుకున్నారు.

శాస్త్ర పరిశోధనలకు ప్రోత్సాహం

అత్యాధునిక కృత్రిమ మేధ, ప్రైవేట్ పెట్టుబడులు, కొత్త సాంకేతికతల ద్వారా పరిశోధనలను వేగవంతం చేసి ప్రపంచ సాంకేతిక రంగంలో అమెరికా ఆధిపత్యాన్ని కొనసాగించడమే సదస్సు ప్రధాన లక్ష్యంగా పేర్కొన్నారు. అమెరికా కాంగ్రెస్ 1959లో ఏర్పాటు చేసిన నేషనల్ మెడల్ ఆఫ్ సైన్స్ దేశంలోని శాస్త్రవేత్తలు, ఇంజినీర్లకు అందించే అత్యున్నత గౌరవాల్లో ఒకటిగా పరిగణిస్తారు. భౌతిక, జీవ, గణిత, ఇంజినీరింగ్, కంప్యూటర్ సైన్స్ తదితర రంగాల్లో విశేష సేవలు అందించిన వారికి ఈ పురస్కారాన్ని అందజేస్తారు. ఇప్పటివరకు 529 మంది ప్రముఖులు ఈ మెడల్‌ను అందుకున్నట్లు సమాచారం.

మొదటిపేజీ తరువాయి

బస్సులపై రష్యా దాడి.. 33 మంది మృతి

క్రామటోర్స్క్‌లో రెండు ప్రయాణికుల బస్సులు ధ్వంసం మరో 18 మంది గాయాలు

ఘటనను ఖండించిన ఉక్రెయిన్ అధికారులు

క్రామటోర్స్క్, అక్టోబర్ 8 అక్షరం న్యూస్:



ఉక్రెయిన్‌పై రష్యా దాడులు కొనసాగుతున్న వేళ తూర్పు ఉక్రెయిన్‌లోని క్రామటోర్స్క్ నగరంలో విషాద ఘటన చోటుచేసుకుంది. ప్రయాణికులతో వెళ్తున్న రెండు బస్సులను లక్ష్యంగా చేసుకుని గురువారం జరిగిన దాడిలో కనీసం 33 మంది మృతి చెందారు. మరో 18 మంది గాయపడ్డారు. గాయపడిన వారిని సమీపంలోని ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు.గైడెడ్ బాంబుతో దాడిరష్యా నియంత్రణలో లేని తూర్పు ఉక్రెయిన్‌లోని కీలక నగరాల్లో క్రామటోర్స్క్ ఒకటి. ఇటీవలి కాలంలో ఈ ప్రాంతంపై రష్యా దాడులు పెరిగాయని ఉక్రెయిన్ అధికారులు చెబుతున్నారు. ప్రయాణికులతో వెళ్తున్న రెండు బస్సులు రోడ్డుపై ఉన్న సమయంలో దాడి జరగడంతో అవి తీవ్రంగా దెబ్బతిన్నాయి. ప్రాథమిక దర్యాప్తులో గైడెడ్ బాంబును ఉపయోగించినట్లు తేలిందని అధికారులు తెలిపారు.తీవ్రంగా ఖండించిన ఉక్రెయిన్‌ప్రయాణికులతో ఉన్న బస్సులను లక్ష్యంగా చేసుకోవడాన్ని డొనెట్స్క్ ప్రాంత గవర్నర్ వాదిమ్ ఫిలాష్కిన్ తీవ్రంగా ఖండించారు. ఈ దాడి ద్వారా సాధారణ పౌరులను రష్యా లక్ష్యంగా చేసుకుందని ఆరోపించారు. ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలొదిమిర్ జెలెన్స్కీ కూడా ఘటనపై తీవ్రంగా స్పందించారు.కాగా, ఈ దాడికి ఒక రోజు ముందు ఉత్తర ఉక్రెయిన్‌లోని ప్రిలుకీ నగరంలోనూ రష్యా దాడి జరిగింది. నివాస భవనంపై జరిగిన క్షిపణి దాడిలో 22 మంది మృతి చెందగా.. వారిలో ఐదుగురు చిన్నారులు ఉన్నట్లు ఉక్రెయిన్ అధికారులు తెలిపారు. వరుస దాడులతో పౌర ప్రాంతాల్లో ఆందోళన నెలకొంది.

పోత్కపల్లి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన పెద్దపల్లి డిసిపి శ్రీ రామ్‌రెడ్డి

పెద్దపల్లి ఓదెల అక్టో బర్ 08(అక్షరం న్యూస్)

క్రైమ్ క్రిమినల్ ట్రాకింగ్ నెట్వర్క్ సిస్టంలో వివరాలు ఎప్పటికప్పుడు కచ్చితంగా నమోదు చేయాలని పెద్దపల్లి డిసిపి భూక్య రామ్ రెడ్డి పేర్కొన్నారు ఈ సందర్భంగాపోత్కపల్లి పోలీస్ స్టేషన్ ఆకస్మికంగా మంగళవారం తనిఖీ చేశారు స్టేషన్కు వచ్చినపిటిషనర్లతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలి వయోవృద్ధులకు ప్రథమ ప్రాధాన్యతనిచ్చి, వారికి సముచిత గౌరవం ఇవ్వాలి క్రైమ్ క్రిమినల్ ట్రాకింగ్ నెట్వర్క్ సిస్టం ఎంట్రీలు ఎప్పటికప్పుడు పూర్తి చేయాలి సిబ్బంది పనితీరు మరియు పోలీస్ స్టేషన్ రికార్డులను పరిశీలించారు సందర్భంగా పోలీస్ స్టేషన్ ఆవరణ, రిసెప్షన్ కౌంటర్, మరియు టెక్ టీమ్ విభాగాలను పరిశీలించారు. అనంతరం స్టేషన్‌లోని పలు కీలక రికార్డులను, కేస్ డైరీలను లోతుగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా డిసిపి సిబ్బందితో సమావేశమై పలు సూచనలు మరియు ఆదేశాలు జారీ చేశారు:పిటిషనర్లతో ప్రవర్తన వయోవృద్ధులకు ప్రాధాన్యత పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులు మరియు పిటిషనర్లతో సిబ్బంది మర్యాదపూర్వకంగా, సానుభూతితో వ్యవహరించాలి. ముఖ్యంగా వయోవృద్ధులకు వృద్ధులకు ప్రత్యేక గౌరవం ఇస్తూ, వారి ఫిర్యాదులు మరియు సమస్యల పరిష్కారానికి ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టం చేశారు.క్రిమినల్ ట్రాకింగ్ నెట్వర్క్ సిస్టం లో వివరాలను ఎప్పటికప్పుడు ఖచితత్వంతో నమోదు చేయాలి. సాంకేతిక పరిజ్ఞానాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలి.స్టేషన్ నిర్వహణ. పోలీస్ స్టేషన్ ఆవరణను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని, రికార్డుల నిర్వహణ పక్కాగా ఉండాలని ఆదేశించారు. ఈ ఆకస్మిక తనిఖీ కార్యక్రమంలో సుల్తానాబాద్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రంజిత్ రావు, పోత్కపల్లి సబ్ ఇన్స్పెక్టర్ సనత్ కుమార్ మరియు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



అర్హురాలైన గిరిజన యువతికి ఉద్యోగం రాకుండా అడ్డుగింతలు

అర్హురాలైన గిరిజన మహిళకు దక్కకుండా కొందరి కుట్ర

డిగ్రీ చదివినా దక్కని న్యాయం.. సెంటర్‌కు తాళం వేసి ఆందోళన

నాలుగు రోజులుగా మూతపడ్డ కేంద్రం.. చిన్నారుల అవస్థలు

స్పందించని అధికారులు.. సర్వత్రా విమర్శలు


భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ములకలపల్లి/

అక్టోబర్ 8/ అక్షరం న్యూస్:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం, కొత్తగంగారం పంచాయతీ పరిధిలోని పాత గంగారంలో అంగన్వాడీ ఆయా పోస్టు నియామకం తీవ్ర వివాదానికి దారితీసింది. అన్ని అర్హతలూ ఉన్న ఓ నిరుపేద గిరిజన (కోయ) మహిళకు ఉద్యోగం రాకుండా కొందరు స్థానికులు మోకాలొడ్డుతుండటంతో గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

ప్రతిభ ఉన్నా తప్పని తిప్పలు:

కొత్త గంగారానికి చెందిన కల్లూరి రాజు, సావిత్రిల కుమార్తె కల్లూరి సత్యభామ (28) ఉన్నత విద్యావంతురాలు. ఇంటర్మీడియట్ సీఈసీలో 1000కి 915 మార్కులు సాధించడంతో పాటు డిగ్రీ పూర్తి చేసింది. ఆరేళ్ల క్రితం బాలరాజుతో



వివాహం జరిగింది. వీరికి ముగ్గురు ఆడపిల్లలు దర్శన 5, జాహ్నవి 3, 7 నెలల ధన్విక ఉన్నారు. భర్త, భార్య ఇద్దరు కూలీ పనులకు వెళ్తూ కుటుంబాన్ని నెట్టుకొస్తున్నారు. ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన అంగన్వాడీ ఆయా నోటిఫికేషన్‌కు సత్యభామ దరఖాస్తు చేసుకుని ఇంటర్వ్యూకి హాజరైంది. విద్యార్హతలు, ప్రతిభ ఆధారంగా ఆమెకు పోస్టు ఖాయమని తెలియడంతో కొందరు స్థానికులు అభ్యంతరం వ్యక్తం చేస్తూ వివాదానికి తెరలేపారు.



హ్యాబిటేషన్ పేరిట అడ్డంకులు:

క్షేత్రస్థాయిలో కాపు గంగారం పేరిట ఎలాంటి గ్రామం లేదని, కొత్తగంగారం హ్యాబిటేషన్‌లో అల్లిగుంపు, మధ్యగుంపు గ్రామాలు ఉన్నాయని స్థానికులు చెబుతున్నారు. ప్రస్తుతం అల్లిగుంపులోని ఓ అద్దె భవనంలో అంగన్వాడీ కేంద్రాన్ని నిర్వహిస్తున్నారు. అయితే ఈ పోస్టు తమ గుంపు వారికే ఇవ్వాలంటూ కొందరు పట్టుబడుతున్నారు.కేంద్రానికి తాళం.. బడి పిల్లలకు బెదిరింపులు: తమకే ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ అల్లిగుంపు వాసులు అంగన్వాడీ కేంద్రానికి తాళం వేశారు. స్కూలుకు వచ్చే చిన్నపిల్లలను సైతం భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆరోపణలు తీవ్రస్థాయిలో వెల్లువెత్తుతున్నాయి. నాలుగు రోజులుగా కేంద్రం మూతపడటంతో చిన్నారులు, గర్భిణులకు పౌష్టికాహారం అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇంత జరుగుతున్నా ఐసీడీఎస్, రెవెన్యూ అధికారులు కన్నెత్తి చూడకపోవడంపై గ్రామస్థులు, ప్రజాసంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి కేంద్రం తాళాలు తెరిపించాలని, నిబంధనల ప్రకారం అర్హురాలైన సత్యభామకు ఉద్యోగం కేటాయించి న్యాయం చేయాలని గ్రామస్థులు, కుటుంబ సభ్యులు డిమాండ్ చేస్తున్నారు.

11 నుంచి ఉమా పృథ్వీ రామలింగేశ్వరాలయంలో దేవీ శరన్నవరాత్రులు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /ములకలపల్లి /అక్టోబర్ 8/ అక్షరం న్యూస్:



స్థానిక శ్రీ ఉమా పృథ్వీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలను ఈ నెల 11వ తేదీ నుంచి 20 వరకు అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ నరాటి ప్రసాద్, ప్రధాన అర్చకులు వి. సురేష్ శర్మ తెలిపారు. ఆదివారం 11-10-2026 కలశస్థాపన, అమ్మవారి తాత్కాలిక విగ్రహ ప్రతిష్ఠతో ఉత్సవాలు ప్రారంభమవుతాయని తెలిపారు. నవరాత్రుల సందర్భంగా ప్రతిరోజూ ఉదయం 10:30 గంటలకు అమ్మవారి ప్రత్యేక పూజలు, మహిళలచే సామూహిక కుంకుమార్చనలు నిర్వహిస్తామని వెల్లడించారు. ఉత్సవాల ముగింపు రోజైన విజయదశమి 20-10-2026 వ తేదీ మంగళవారం రాత్రి 7 గంటలకు విశేష శమీ పూజ ఉంటుందని వివరించారు.భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించాలని, ఉత్సవాల విజయవంతానికి ధన, ద్రవ్య, వస్తు రూపంలో సహాయ సహకారాలు అందించాలని వారు కోరారు. ఇతర వివరాలకు 9640141600, 9912546357 నంబర్లలో సంప్రదించాలని అన్నారు.



నేరేడుచర్ల మార్కెట్ కమిటీకి కొత్త పాలకవర్గం

చైర్‌పర్సన్‌గా రంగినేని స్పందన..

వైస్ చైర్‌పర్సన్‌గా మునగాల భాస్కర్‌రెడ్డి

సూర్యాపేట/నేరేడుచర్ల, అక్టోబర్ 10: అక్షరం న్యూస్

నేరేడుచర్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ 5వ పాలకవర్గాన్ని తెలంగాణ ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు వ్యవసాయ, సహకార శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్‌గా రంగినేని స్పందన, వైస్ చైర్‌పర్సన్‌గా మునగాల భాస్కర్‌రెడ్డి నియమితులయ్యారు. నేరేడుచర్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ పదవికి ఓసీ (జనరల్) రిజర్వేషన్ ఖరారు చేసినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. పాలకవర్గం పదవీకాలం ఉత్తర్వులు జారీ చేసిన తేదీ నుంచి రెండేళ్లు లేదా తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు కొనసాగనుంది.మార్కెట్ కమిటీ సభ్యులుగా సూరోజు రవీంద్రచారి, పోతురాజు జ్యోతి, బుర్రి వెంకటయ్య, రామావత్ వస్య, ధనావత్ సైదు, ఉట్కూరి సైదులు, కర్నం రామ నర్సయ్య, పల్లె కాశయ్య, గడ్డం ప్రియాంక, కాతి శ్రీనివాస్‌రెడ్డి, పోలా విశ్వనాథం, రెబ్బే రమేష్, జిల్లా మార్కెటింగ్ అధికారి సూర్యాపేట, హుజూర్‌నగర్ సహాయ వ్యవసాయ సంచాలకుడు, నేరేడుచర్ల మున్సిపల్ చైర్‌పర్సన్లను ప్రభుత్వం నియమించింది. దీంతో చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్‌తో కలిపి మొత్తం 17 మందితో నేరేడుచర్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ 5వ పాలకవర్గం ఏర్పడింది. ఈ నియామకాలు వ్యవసాయ మార్కెటింగ్ డైరెక్టర్, హైదరాబాద్ ధ్రువీకరణకు లోబడి ఉంటాయని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది.





పంటలను కాపాడేందుకు విద్యుత్ ఇవ్వాలి

- ట్రాన్స్‌కో ఏఈ కార్యాలయం ఎదుట సీపీఐ ధర్నా

సూర్యాపేట/నేరేడుచర్ల, అక్టోబర్ 8: అక్షరం న్యూస్

పంటలు చేతికొచ్చే దశలో విద్యుత్ కోతలు విధించడం సరికాదని, రైతులకు రోజుకు 10 నుంచి 12 గంటల విద్యుత్ సరఫరా చేయాలని సీపీఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు డిమాండ్ చేశారు. గురువారం నేరేడుచర్ల ట్రాన్స్‌కో ఏఈ కార్యాలయం ఎదుట సీపీఐ, రైతు సంఘం ఆధ్వర్యంలో విద్యుత్ కోతలకు నిరసనగా ధర్నా నిర్వహించారు. వరి కంకులు పాలుపోసుకునే దశలో ఉన్నందున నీరు అందక పంటలు ఎండిపోయే ప్రమాదం ఉందన్నారు. అవసరమైతే పరిశ్రమలకు కోతలు విధించి రైతులకు విద్యుత్ అందించాలని కోరారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి రైతుల సమస్యలను పరిష్కరించాలని సూచించారు. కార్యక్రమంలో కత్తి శ్రీనివాసరెడ్డి, రావుల సత్యం, చిలకరాజు శ్రీను, కొమర్రాజు వెంకట్, పరికె భరత్, కటికోల వెంకన్న, బెల్లంకొండ గోవిందు గౌడ్, సోమగాని వెంకటేశ్వర్లు, బండి సాంబయ్య, సోమగాని పురుషోత్తం, శీలం రాంబాబు, కన్నా బిక్షం, ఎస్‌కే సయ్యద్ పాషా, బత్తిని శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



బతుకమ్మ నిమజ్జన ఘాట్ల వద్ద పారిశుధ్య పనులు

జ్యోతినగర్, ఎన్టీపీసీ అక్టోబర్ 8 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ :

రాబోయే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని బతుకమ్మ నిమజ్జనానికి వచ్చే మహిళలు, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా 29వ డివిజన్ పరిధిలోని నిమజ్జన ఘాట్ల వద్ద పారిశుధ్య పనులను ముమ్మరం చేశారు. డివిజన్ కార్పొరేటర్ నిమ్మరాజుల రజిని రవి ఆధ్వర్యంలో ఘాట్ల పరిసరాలను శుభ్రం చేయించే పనులు కొనసాగుతున్నాయి. బతుకమ్మ పండుగ సందర్భంగా పెద్ద సంఖ్యలో మహిళలు బతుకమ్మలను తీసుకుని నిమజ్జనానికి తరలివచ్చే అవకాశం ఉండటంతో ముందస్తుగా ఘాట్ల వద్ద పేరుకుపోయిన చెత్తాచెదారం, పిచ్చిమొక్కలు, ఇతర వ్యర్థాలను తొలగిస్తున్నారు. నిమజ్జన ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండేలా ప్రత్యేక పారిశుధ్య చర్యలు చేపడుతున్నారు. ప్రజలు సురక్షితంగా బతుకమ్మలను నిమజ్జనం చేసుకునేలా అవసరమైన ఏర్పాట్లపై కూడా దృష్టి సారిస్తున్నారు. పండుగ సమయంలో నిమజ్జన ఘాట్ల వద్ద జనసందోహం ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున పారిశుధ్య నిర్వహణతో పాటు పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు కార్పొరేటర్ తెలిపారు. బతుకమ్మ నిమజ్జనం పూర్తయ్యే వరకు ఘాట్ల వద్ద పరిశుభ్రతను కొనసాగించేలా సిబ్బందితో సమన్వయం చేసుకుంటామని పేర్కొన్నారు. బతుకమ్మ పండుగను ప్రజలు ఆనందోత్సాహాలతో, ప్రశాంత వాతావరణంలో జరుపుకునేలా అవసరమైన సౌకర్యాల కల్పనకు కృషి చేస్తున్నామని నిమ్మరాజుల రజిని రవి తెలిపారు. నిమజ్జన ప్రాంతాల్లో చెత్త వేయకుండా ప్రజలు కూడా సహకరించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆమె కోరారు.

బ్రాండెడ్ వస్త్రాలకు ఎస్‌జీఎం ఫ్యాబ్రిక్స్

సూర్యాపేట టౌన్ , అక్టోబర్ 8: అక్షరం న్యూస్

సూర్యాపేట పట్టణంలోని చర్చి కాంపౌండ్ ప్రాంతంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్‌జీఎం ఫ్యాబ్రిక్స్ వస్త్ర షోరూమ్‌ను మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత గురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వినియోగదారుల అభిరుచికి అనుగుణంగా నాణ్యమైన వస్త్రాలను అందించి వారి ఆదరణ పొందాలని నిర్వాహకులకు సూచించారు.షోరూమ్ నిర్వాహకులు మాట్లాడుతూ తమ వద్ద లినెన్, రేమండ్, రామరాజు కాటన్తో పాటు పలు రకాల బ్రాండెడ్ వస్త్రాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. దసరా పండుగ వరకు ప్రత్యేక రాయితీ ఆఫర్లు అందిస్తున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు చిలుముల సునీల్‌రెడ్డి, నాగుల వాసు, తాహెర్ మున్నీర్, మాజీ కౌన్సిలర్ మడిపల్లి విక్రమ్, రేణుబాబు, రాచకొండ శ్రీనివాస్, గండూరి శంకర్, చిలుముల సైదిరెడ్డి, జూలకంటి నాగరాజు, నిర్వాహకులు గిరీష్, సురేష్, శ్రీనివాస్, సాయి సంతోష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



అర్హులందరికీ స్మార్ట్ కార్డులు పంపిణీ

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /ములకలపల్లి /అక్టోబర్ 8 /అక్షరం న్యూస్:

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని తహసీల్దార్ స్వాతి బిందు తెలిపారు. గురువారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ కొర్సా చంద్రలేఖ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు స్మార్ట్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్మార్ట్ కార్డుల ద్వారా ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత సులభతరం అవుతాయన్నారు. కాంగ్రెస్ నాయకుడు బత్తుల అంజి మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే జారే ఆదినారాయణ సహకారంతో మండలంలో త్వరలోనే అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు అందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో రమేష్, ఉపసర్పంచ్ పువ్వాల లలితారావు, ఎస్ఐఆర్ కోఆర్డినేటర్ సురభి రాజేష్, యూత్ కాంగ్రెస్ నాయకుడు పాలకుర్తి సుమిత్, వార్డు సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.





ప్రభుత్వ విద్యతోనే ఉజ్వల భవిష్యత్

- ప్రభుత్వ చేయూతతో విద్యార్థుల ఉన్నతికి బాటలు

- జిల్లా ఇంటర్ విద్యాధికారి సులోచన రాణి

సూర్యాపేట/నేరేడుచర్ల, అక్టోబర్ 8: అక్షరం న్యూస్

ప్రభుత్వం అందిస్తున్న విద్యా చేయూతను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూర్యాపేట జిల్లా ఇంటర్ విద్యాధికారి బి. సులోచన రాణి అన్నారు. గురువారం నేరేడుచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ పి. నీరజ అధ్యక్షతన విద్యార్థులకు ఏకరూప దుస్తులు, కళాశాల బ్యాగులు, బెల్టులు, గుర్తింపు కార్డులు, పాదరక్షలు తదితర సామగ్రిని పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సులోచన రాణి మాట్లాడుతూ ప్రభుత్వ ఇంటర్ విద్యను బలోపేతం చేస్తూ పేద, మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన ఉన్నత విద్య అందించేందుకు ప్రభుత్వం పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతోందన్నారు. ప్రభుత్వ కళాశాలల్లో విద్యార్థులకు ఉచిత పుస్తకాలు, నోట్స్, దుస్తులు తదితర సౌకర్యాలు కల్పించడం అభినందనీయమన్నారు. ప్రభుత్వ కళాశాలల్లో త్వరలో మధ్యాహ్న భోజన పథకం అమలు చేసేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోందని తెలిపారు. ఈ అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. తల్లిదండ్రులు ప్రైవేటు విద్యపై ఉన్న మోజును తగ్గించుకుని ప్రభుత్వ విద్యాసంస్థలను ప్రోత్సహించాలని కోరారు. అనంతరం కళాశాల ఆవరణలో విద్యార్థినుల ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆటపాటలతో విద్యార్థినులు, అధ్యాపకులు సందడి చేశారు.కళాశాల ప్రిన్సిపల్ పి. నీరజ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను విద్యార్థులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుని ఈ విద్యా సంవత్సరంలో మెరుగైన ఉత్తీర్ణత సాధించి కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. వచ్చే విద్యా సంవత్సరంలో ప్రవేశాల సంఖ్య మరింత పెరగాలని కోరారు.కార్యక్రమంలో హుజూర్నగర్ ప్రిన్సిపల్ గీతాబాయి, అధ్యాపకులు పి. వెంకటరమణ, డాక్టర్ మద్దిమడుగు సైదులు, ప్రణతి, కేఎల్ఎన్ రావు, వెంకన్న, శ్రీనివాసులు, సునీత, ప్రసాద్, అంజయ్య,





నరసింహాచారి, గణేష్, వీరు, వెన్నెల, జానకిరామ్ రెడ్డి, అపర్ణ, వీరేష్, సిబ్బంది అన్వేష్, వెంకన్న, దుర్గయ్య, సుశాంత్, మహబూబ్ బేగం, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సెలవుల్లో చదువుకు పదును

- దసరా సెలవులు.. చదువుకు మలుపు

- చేతిరాత సాధనకు ప్రోత్సాహం...

సూర్యాపేట/నేరేడుచర్ల, అక్టోబర్ 8: అక్షరం న్యూస్

విద్యార్థులు కనీస సామర్థ్యాలను సాధించేందుకు రానున్న దసరా సెలవులను సద్వినియోగం చేసుకోవాలని పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేరేడుచర్ల ప్రధానోపాధ్యాయుడు బట్టు మధు సూచించారు. విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించేలా సెలవులను ప్రణాళికాబద్ధంగా వినియోగించుకోవాలని తెలిపారు.తెలుగు, హిందీ, ఆంగ్ల భాషల్లో ధారాళంగా చదవడం, రాయడంలో వెనుకబడిన విద్యార్థుల సాధనకు ఉపయోగపడే చేతిరాత పుస్తకాలను దాత పొలిశెట్టి అశోక్ సౌజన్యంతో విద్యార్థులకు పంపిణీ చేశారు. సెలవుల్లో ప్రతిరోజూ కొంత సమయం చదవడం, రాయడం సాధన చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం. సైదులు, బి. భానుమతి, భాషోపాధ్యాయులు ఎం. నాగమణి, బి. బికోజి, నెమ్మాది వెంకటేశ్వర్లు, ఎస్.డి. అఫ్రోన్, కె. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



'బెస్ట్ మైండ్ పవర్ మోటివేషనల్ స్పీకర్' గా మ్యాజిక్ రాజాకు జాతీయ అవార్డు





జ్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 8 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

గోదావరిఖని కి చెందిన ప్రముఖ ఇంద్రజాలికులు, మోటివేషనల్ స్పీకర్ మేజిక్ రాజాకు జాతీయ అవార్డు లభించింది. ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ సైకలాజికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం హైదరాబాద్ నాంపల్లిలోని ఇందిరా ప్రియదర్శిని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలోని సెమినార్ హాల్ లో డాక్టర్ బీవీ పట్టాభిరామ్ స్మారక జాతీయ అవార్డ్స్-2026 కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మేజిక్ రాజాను అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు, కార్యక్రమ చీఫ్ కో-ఆర్డినేటర్, ప్రముఖ సైకాలజిస్ట్ డాక్టర్ ఎంఏ కరీం, అతిథులు ఘనంగా సన్మానించి 'బెస్ట్ మైండ్ పవర్ మోటివేషనల్ స్పీకర్' అవార్డును అందజేసి, అభినందించారు. రాజా సీనియర్ ఇంద్రజాలికులు మాత్రమే కాకుండా మిమిక్రీ, మైమ్, వెంట్రిలాక్విజం కళాకారుడిగా, నటుడిగా, వ్యాఖ్యాతగా, జర్నలిస్ట్ గా, న్యూస్ రీడర్ గా, మోటివేషనల్ స్పీకర్‌గా బహుముఖ ప్రజ్ఞాశాలిగా సేవలందిస్తున్నారు. ఎన్ఎల్పీ, జీవన విద్యలో శిక్షణ పొందిన ఆయన పలు పాఠశాలల్లో విద్యార్థులకు మెమరీ టెక్నిక్స్, రీడింగ్ స్కిల్స్, పాజిటివ్ థింకింగ్, లక్ష్య సాధన, తదితర అంశాలపై ప్రేరణాత్మక ఉపన్యాసాలు అందిస్తున్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాలలో పలు వేదికలపై వ్యాఖ్యాతగా.. కామెడీ స్కిట్స్ కళా ప్రదర్శనలు నిర్వహిస్తూ మానసికోల్లాసం, వ్యక్తిత్వ వికాసానికి దోహదపడే కార్యక్రమాలను చేపడుతున్నారు. ఆయన సేవలను గుర్తించిన తమ అసోసియేషన్ రాజా ను ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు సంస్థ అధ్యక్షులు డాక్టర్ కరీం తెలిపారు. అనంతరం మేజిక్ రాజా ప్రదర్శించిన మాట్లాడే బొమ్మ సభికులను విశేషంగా ఆకట్టుకుంది. అసోసియేషన్ అధ్యక్షులు కరీం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చంద్రా ముఖర్జీ, డాక్టర్ జీ.రాజేశ్వర్ రావు, డాక్టర్ టి.అంజనా మూర్తి, డాక్టర్ రాహతుల్లా, డాక్టర్ గర్రె శంకర్ రావు, డాక్టర్ సుబ్బారెడ్డి, డాక్టర్ అనితా జ్యోతి, డాక్టర్ ఆజం అలీ, డాక్టర్ భాగ్యవతి, సీనియర్ మెజీషియన్లు ఎన్ఆర్ కరెంట్, మధుబాల, ఉదయశ్రీ తదితరులు పాల్గొన్నారు. కాగా రాజా జాతీయస్థాయి అవార్డు అందుకోవడం పట్ల ఉమ్మడి కరీంనగర్ జిల్లా మెజీషియన్స్ అసోసియేషన్ సభ్యులు, స్థానిక కళాకారులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

మహిళలు స్వయం శక్తితో ఎదగాలి - మనాలి ఠాకూర్

జ్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 8 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

: మహిళలు స్వయం శక్తితో ఎదిగి ఆర్థికంగా బలోపేతం కావాలని మనాలి ఠాకూర్ అన్నారు. గురువారం అంతర్గం మండలం బద్రిపల్లి గ్రామంలో మహిళలతో ఆమె సమావేశమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మహిళల స్వయం ఉపాధి, ఆర్థిక స్థితిగతులు, ఎదుర్కొంటున్న సమస్యలపై ఆరా తీశారు. మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించి కుటుంబంతోపాటు సమాజ అభివృద్ధిలోనూ భాగస్వాములు కావాలని సూచించారు. స్వయం శక్తితో ఎదిగి ఇతర మహిళలకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. బద్రిపల్లి గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని మహిళలను కోరారు. ప్రజల సమస్యలను ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్ ఠాకూర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని మనాలి ఠాకూర్ తెలిపారు.



సింగరేణి పాఠశాలలో సీఎం బ్రేక్‌ఫాస్ట్ ప్రారంభం

-ప్రారంభించిన మందమర్రి ఏరియా జిఎం ఎన్. రాధాకృష్ణ

మంచిర్యాల జిల్లా/ మందమర్రి, అక్టోబర్ 8/అక్షరం న్యూస్ -:

సింగరేణి పాఠశాలలో విద్యార్థులకు పౌష్టికాహారం అందించడంతో పాటు వారి ఆరోగ్యం, ఏకాగ్రత మరియు విద్యాభ్యాసాన్ని మెరుగుపరిచే ఉద్దేశంతో నిర్వహిస్తున్న "సీఎం బ్రేక్‌ఫాస్ట్ కార్యక్రమాన్ని" జీఎం ఎన్. రాధాకృష్ణ చేతుల మీదుగా ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జీఎం రాధాకృష్ణ విద్యార్థులతో మాట్లాడుతూ, ప్రతిరోజూ ఉదయం పౌష్టికాహారంతో కూడిన అల్పాహారం తీసుకోవడం వల్ల విద్యార్థులు ఆరోగ్యంగా, ఉత్సాహంగా ఉండటంతో పాటు పాఠాలపై ఏకాగ్రతతో దృష్టి సారించి మెరుగ్గా చదువుకోవడానికి ఎంతో దోహదపడుతుందని తెలిపారు. విద్యార్థుల శారీరక, మానసిక వికాసానికి సమతుల్యమైన ఆహారం ఎంతో అవసరమని వివరించారు. అనంతరం జీఎం రాధాకృష్ణ పాఠశాలను సందర్శించి, త్వరలో నిర్వహించనున్న స్కూల్ డే మరియు గోల్డెన్ జూబ్లీ వేడుకలను దృష్టిలో ఉంచుకొని పాఠశాల తరగతి గదులు, పరిసరాలను పరిశీలించారు. పాఠశాల పరిసరాలను సుందరంగా తీర్చిదిద్దడంతో పాటు అవసరమైన అభివృద్ధి, మరమ్మతు పనులను త్వరితగతిన చేపట్టాలని సివిల్ విభాగం అధికారి నవీన్ కి మౌఖిక ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ అశోక్ ప్రత్యేకంగా సింగరేణి హైస్కూల్, మందమర్రిలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులను కూడా శరవేగంగా పూర్తి చేయాలని జీఎం రాధాకృష్ణని కోరారు. విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు పాఠశాల మౌలిక వసతులను మరింత అభివృద్ధి చేయాల్సిన అవసరాన్ని ఆయన జీఎం దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్‌మాస్టర్ జె. పురుషోత్తం, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు. సీఎం బ్రేక్‌ఫాస్ట్ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు పౌష్టికాహారం అందించడంతో పాటు, పాఠశాల అభివృద్ధికి చేపడుతున్న చర్యల పట్ల పాఠశాల సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.



మేడిపల్లి మహిళా సంఘానికే రేషన్ షాపు కేటాయించాలి

జ్యోతినగర్, ఎన్టీపీసీ అక్టోబర్ 8 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

: రామగుండం నగరపాలక సంస్థ పరిధిలోని 1వ డివిజన్ మేడిపల్లికి కేటాయించాల్సిన రేషన్ షాపును పక్క డివిజన్‌కు కేటాయించడంపై 1వ డివిజన్ కార్పొరేటర్ మడిపెల్లి విజయ మల్లేష్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. స్థానిక ప్రజాప్రతినిధిగా తనకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా అధికారులు రేషన్ షాపు కేటాయింపుపై నిర్ణయం తీసుకోవడం సరికాదని ఆమె పేర్కొన్నారు.మేడిపల్లి ప్రాంతంలోని మహిళా సంఘానికి రేషన్ షాపును కేటాయిస్తే స్థానిక మహిళలకు ఉపాధి అవకాశాలు లభించడంతో పాటు, డివిజన్ ప్రజలకు కూడా సమీపంలోనే నిత్యావసర సరుకులు పొందే అవకాశం ఉంటుందని విజయ మల్లేష్ తెలిపారు. స్థానిక అవసరాలను పరిగణనలోకి తీసుకోకుండా పక్క డివిజన్‌కు రేషన్ షాపును కేటాయించడం వల్ల మేడిపల్లి మహిళా సంఘానికి అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేయాల్సిన సమయంలో వారికి లభించాల్సిన ఉపాధి అవకాశాలను దూరం చేయడం తగదన్నారు. రేషన్ షాపు నిర్వహణ ద్వారా మహిళా సంఘానికి ఆదాయ వనరు ఏర్పడటంతో పాటు స్థానిక ప్రజలకు సేవ చేసే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఈ విషయంపై రామగుండం శాసనసభ్యులు ఎంఎస్ రాజ్ ఠాకూర్, సంబంధిత ఉన్నతాధికారులు తక్షణమే జోక్యం చేసుకోవాలని ఆమె కోరారు. పక్క డివిజన్‌కు చేసిన రేషన్ షాపు కేటాయింపును వెంటనే పునఃపరిశీలించి, 1వ డివిజన్ మేడిపల్లి మహిళా సంఘానికే న్యాయబద్ధంగా కేటాయించాలని కార్పొరేటర్ మడిపెల్లి విజయ మల్లేష్ డిమాండ్ చేశారు.



నిరుపేదలకు 'అమృత కలశం'

- కల్వచర్లలో నిత్యావసర సరుకుల పంపిణీ..

- 26 ఏళ్లుగా సత్యసాయి సేవలు

జ్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 8 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

పెద్దపల్లి జిల్లా రామగిరి మండలంలోని కల్వచర్ల గ్రామంలో నిరుపేదలకు నిత్యావసర సరుకులను అందజేశారు. శ్రీ సత్యసాయి సేవా కార్యక్రమాల్లో భాగంగా గురువారం సాయంత్రం 'అమృత కలశం' పేరుతో సరుకుల పంపిణీ నిర్వహించారు. కల్వచర్ల శ్రీ సత్యసాయి భజన మండలి కన్వీనర్ నూక రమేష్ ప్రతి నెలా నలుగురు నిరుపేద కుటుంబాలకు నిత్యావసర సరుకులు అందిస్తున్నారు.

26 ఏళ్లుగా సత్యసాయి సేవలు

రమేష్ 26 ఏళ్లుగా సత్యసాయి భక్తుడిగా వివిధ సమితులకు కన్వీనర్‌గా పనిచేస్తూ పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. 42 ఏళ్ల సింగరేణి ఉద్యోగ ప్రస్థానం అనంతరం స్వగ్రామమైన కల్వచర్లలోని తన నివాసం 'సాయి నిలయం'లో శ్రీ సత్యసాయి భజన మండలితో పాటు సత్యసాయి బాలవికాస్ కేంద్రాన్ని నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఈ నెల రొడ్డ లక్ష్మి, తుమ్మెటి కవిత, బూస శంకరమ్మలకు నిత్యావసర సరుకుల సంచులను అందజేశారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ గంట వెంకట రమణారెడ్డి, కొలిపాక సారయ్య, మేకల మారుతి, గుండ శంకరయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ.. దేవుని పేరిట తమకు నిత్యావసర సరుకులు అందించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. రమేష్ కుటుంబం ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు.



విద్యార్థుల సంక్షేమంలో భాగంగా సి.ఎం. బ్రేక్ ఫాస్ట్ పథకం అమలు

- కార్మిక, ఉపాధి శిక్షణ,భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి

మంచిర్యాల జిల్లా/ మందమర్రి, అక్టోబర్ 8/ అక్షరం న్యూస్ -:

ప్రభుత్వ విద్యా సంస్థలలో చదువుతున్న విద్యార్థుల సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం సి.ఎం. బ్రేక్ ఫాస్ట్ పథకాన్ని అమలు చేస్తుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. గురువారం జిల్లాలోని మందమర్రి మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ పాఠశాలలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, మండల తహసీల్దార్ సతీష్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాజేశ్వర్ లతో కలిసి సి.ఎం. బ్రేక్ ఫాస్ట్ పథకాన్ని ప్రారంభించి విద్యార్థులతో కలిసి అల్పాహారం స్వీకరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సి.ఎం. బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని అమలు చేస్తుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థులకు పౌష్టికాహారం అందించి, వారి ఆరోగ్యాన్ని పరిరక్షించడంతో పాటు చదువుపై మరింత శ్రద్ధ చూపేలా ప్రోత్సహించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికాహారం అందించడం ద్వారా వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేయవచ్చని తెలిపారు. మందమర్రి మోడల్ స్కూల్ తెలంగాణ పబ్లిక్ స్కూల్‌గా ఎంపిక కావడం సంతోషకరమని, తాను ఎం.పి.గా ఉన్న సమయంలో కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు తీసుకొచ్చి మందమర్రిలో మోడల్ స్కూల్‌ను ఏర్పాటు చేయించానని తెలిపారు. విద్యార్థులు పట్టుదల, ఏకాగ్రత, క్రమశిక్షణతో చదువుకుంటే ఎంచుకున్న లక్ష్యాలను తప్పకుండా సాధించగలరని తెలిపారు. విద్యార్థులకు చిన్నతనం నుండి క్రమశిక్షణ అలవాటు చేయాలని, తద్వారా భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో నిలిచేందుకు దోహదపడుతుందని తెలిపారు. జిల్లాలోని చెన్నూర్ నియోజకవర్గంలో వసతి సదుపాయంతో కూడిన 2 వేల 500 విద్యార్థులకు సోమన్‌పల్లిలో 200 కోట్ల రూపాయల వ్యయంతో అత్యాధునిక సౌకర్యాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని, వచ్చే ఏడాదిలో ఈ పాఠశాలను ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా యువతకు వృత్తి విద్యా కోర్సులలో శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత విద్యను అభ్యసించి ఎంచుకున్న లక్ష్యాన్ని సాధించే దిశగా కృషి చేయాలని తెలిపారు. ప్రజాపాలన ప్రభుత్వంలో విద్య, వైద్య రంగాలలో ఎలాంటి లోపాలు లేకుండా ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించి, వాటిని దశల వారీగా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థుల అభ్యున్నతికి, ప్రభుత్వ విద్యాసంస్థల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



మేడిపల్లి గని మూసివేత పనుల పరిశీలన

భూ పునరుద్ధరణ పనులపై సంతృప్తి వ్యక్తం చేసిన ఐఐఈఎస్‌టీ ప్రొఫెసర్

జ్యోతినగర్, ఎన్టీపీసీ అక్టోబర్ 8 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ :

సింగరేణి ఆర్జీ-1 ఏరియా పరిధిలోని మేడిపల్లి ఓపెన్‌కాస్ట్ గనిలో చేపడుతున్న తుది గని మూసివేత, భూ పునరుద్ధరణ పనులను పశ్చిమ బెంగాల్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (ఐఐఈఎస్‌టీ) శిబ్‌పూర్‌కు చెందిన సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ గంగోపాధ్యాయ నేతృత్వంలోని బృందం గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించింది. కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ నిబంధనల ప్రకారం గని మూసివేత పనులను మూడో పక్ష సంస్థ ద్వారా తనిఖీ చేయాల్సి ఉండటంతో ఈ పరిశీలన చేపట్టారు. సుమారు 30 ఏళ్లపాటు దేశ ఇంధన అవసరాలకు బొగ్గును అందించిన మేడిపల్లి ఓపెన్‌కాస్ట్ గనిలో బొగ్గు నిల్వలు పూర్తిగా నిండిపోవడంతో 2022లో ఉత్పత్తి కార్యకలాపాలను నిలిపివేశారు.గని మూసివేత అనంతరం డీజీఎంఎస్, పర్యావరణ నిబంధనలకు అనుగుణంగా ప్రాంతాన్ని తిరిగి వినియోగానికి అనుకూలంగా మార్చేందుకు సింగరేణి యాజమాన్యం పునరుద్ధరణ పనులు చేపట్టింది. ఇందులో భాగంగా ఓవర్‌బర్డెన్‌తో ఖాళీ ప్రదేశాలను పూడ్చడం, భూమిని చదును చేయడం, నీటి నిల్వలునేల కోత నివారణ చర్యలు చేపట్టడంతోపాటు పెద్దఎత్తున మొక్కలు నాటారు.ప్రొఫెసర్ గంగోపాధ్యాయ మేడిపల్లి ప్రాంతంలో చేపట్టిన బ్యాక్‌ఫిల్లింగ్ పనుల నాణ్యత, భూమి స్థిరత్వం, మొక్కల పెరుగుదలను పరిశీలించారు. గని ప్రాంతాన్ని తిరిగి సాధారణ భూమిగా, అటవీ ప్రాంతంగా మార్చే ప్రక్రియపై సంతృప్తి వ్యక్తం చేశారు.అనంతరం ఆర్జీ-1 జీఎం కార్యాలయంలో జరిగిన సమావేశంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ లకిడి రమేష్ మేడిపల్లి



గని మూసివేత పనులపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఇప్పటివరకు చేసిన వ్యయం, భవిష్యత్ నిర్వహణ ప్రణాళికలను వివరించారు.కార్యక్రమంలో ఆర్జీ-1 జనరల్ మేనేజర్ డి.లలిత్ కుమార్, కొత్తగూడెం రీజియన్ నాణ్యత విభాగం జీఎం సుజాయ్ ముజెందార్, ఎస్ఓటుజీఎం కె.చంద్రశేఖర్, డీజీఎం ఫారెస్ట్ కర్ణ, కార్పొరేట్ పర్యావరణ విభాగం, ప్రాజెక్ట్ ప్లానింగ్ విభాగం అదనపు మేనేజర్లు తిరుపతి, శంకర్, రవీంద్ర నాథ్, ఆర్జీ-1 ఏరియా సర్వే అధికారి లక్ష్మీరాజం, పర్యావరణ పరిరక్షణ అధికారి వేణు తదితరులు పాల్గొన్నారు.

ఓట్ల అవకతవకలకు బాధ్యత వహిస్తూ సి.ఈ.సి రాజీనామా చేయాలి

- కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా భారీ ధర్నా

- తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి.

మంచిర్యాల జిల్లా/మందమర్రి, అక్టోబర్ 8/ అక్షరం న్యూస్ -:

ఓట్ల తొలగింపులో అవకతవకలకు పాల్పడిన చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి డిమాండ్ చేశారు. గురువారం కేంద్ర ప్రభుత్వ వైఖరికి, ఓట్ల తొలగింపు ప్రక్రియలో జరిగినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న అవకతవకలకు వ్యతిరేకంగా మందమర్రి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ధర్నా, నిరసన కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర కార్మిక, గనుల శాఖ మంత్రి డా. గడ్డం వివేక్ వెంకటస్వామి పిలుపు మేరకు మందమర్రి పాత బస్టాండ్ ఫ్లైఓవర్ బ్రిడ్జి కింద ఈ భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి వివేక వెంకట్ స్వామి మాట్లాడుతూ ఓట్ల తొలగింపులో జరిగిన అవకతవకలకు బాధ్యత వహిస్తూ సి.ఈ.సి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి ధర్నాలో పాల్గొని కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ప్రజల ఓటు హక్కును కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని ఆయన స్పష్టం చేశారు.ప్రజల ఓటు హక్కును కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యతని ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమైనదన్నారు. ప్రజల ఓటు హక్కును దెబ్బతీసే ఎలాంటి చర్యలను సహించేది లేదని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో డిసిసి ప్రెసిడెంట్ పిన్నింటి రఘునాథరెడ్డి, డిసిసి జనరల్ సెక్రెటరీ పులుర్లా లక్ష్మణ్, మందమర్రి పట్టణ ప్రెసిడెంట్ మంద తిరుమల్ రెడ్డి, మాజీ పట్టణ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్, డిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి సొత్కు సుదర్శన్, కాంగ్రెస్ పార్టీ సర్పంచులు, మాజీ జెడ్పీటీసీలు, మాజీ ఎంపీటీసీలు, పట్టణ కాంగ్రెస్ కమిటీ నాయకులు, సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, మైనారిటీ విభాగం మరియు అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



కలియుగ దైవం.. ఖమ్మానికి అభయం..

కోనేటి రాయుడి కొంగు బంగారం గా మారుతున్న..

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 9(అక్షరం న్యూస్)



శ్రీవేంకటేశ్వర స్వామివారి దివ్య అనుగ్రహంతో ఖమ్మం నగరంలో తిరుమల తిరుపతి దేవస్థానం వారి ఆధ్వర్యంలో నిర్మితమవుతున్న శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయం ఖమ్మం జిల్లా ఆధ్యాత్మిక చరిత్రలో ఒక విశిష్టమైన ఘట్టంగా నిలవనుంది. ఖమ్మం నగర ప్రజల చిరకాల ఆకాంక్షను సాకారం చేసే దిశగా ఈ ఆలయ నిర్మాణ కార్యక్రమం ముందుకు సాగడం ఎంతో సంతోషకరమైన విషయం. తిరుమల తిరుపతి దేవస్థానం వంటి ప్రతిష్ఠాత్మక ధార్మిక సంస్థ ఆధ్వర్యంలో శ్రీవారి ఆలయం నిర్మితమవుతుండటం ఖమ్మం నగరానికి లభించిన ప్రత్యేక గౌరవంగా భావించవచ్చు. శ్రీవేంకటేశ్వర స్వామివారు దేశవ్యాప్తంగా కోట్లాది మంది భక్తుల ఆరాధ్య దైవం. తిరుమల క్షేత్రానికి వెళ్లి శ్రీవారిని దర్శించుకోవడం ప్రతి భక్తుడి జీవితంలో ఒక పవిత్రమైన అనుభూతి. అదే దివ్య సన్నిధిని ఖమ్మం నగరంలో అందుబాటులోకి తీసుకురావడం ద్వారా ఈ ప్రాంత భక్తులకు శ్రీవారి దర్శనం మరింత చేరువ కానుంది. ఈ ఆలయం భవిష్యత్తులో కేవలం పూజా కార్యక్రమాలకు పరిమితం కాకుండా వైదిక, ధార్మిక, సాంస్కృతిక కార్యక్రమాలకు ఒక ప్రధాన కేంద్రంగా అభివృద్ధి చెందేలా దోహదపడనుంది. పర్వదినాలు, ప్రత్యేక ఉత్సవాలు, వైదిక కార్యక్రమాల సందర్భంగా భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని అందించే పవిత్ర క్షేత్రంగా రూపుదిద్దుకోనుంది. ఖమ్మం నగరంతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు కూడా ఈ ఆలయం ఒక ముఖ్యమైన ఆధ్యాత్మిక గమ్యస్థానంగా మారనుంది. తద్వారా ఖమ్మం నగరానికి ఆధ్యాత్మిక, సాంస్కృతిక ప్రాధాన్యత మరింత పెరగనుంది. ఈ బృహత్ ఆధ్యాత్మిక కార్యక్రమానికి సహకరిస్తున్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి సహకరిస్తున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు. తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ బి.ఆర్. నాయుడు కి ప్రత్యేక ధన్యవాదాలు. ఈ పవిత్ర వైదిక కార్యక్రమానికి ఆధ్వర్యం వహిస్తున్న త్రిదండి రామానుజ చినజీయర్ స్వామివారి ఆధ్యాత్మిక మార్గదర్శకత్వం ఈ కార్యక్రమానికి విశిష్టతను చేకూరుస్తోంది. ఖమ్మం నగరంలో శ్రీవేంకటేశ్వర స్వామివారి ఆలయ నిర్మాణం త్వరితగతిన పూర్తై, భక్తులకు స్వామివారి దర్శనం అందుబాటులోకి రావాలని ఆకాంక్షిస్తున్నాను. 12 అక్టోబర్ 2026 ఉదయం 9.30 నిముషాలకు జరిగే భూమిపూజ మహోత్సవ పవిత్ర కార్యక్రమానికి ఖమ్మం జిల్లా ప్రజలు, భక్తులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులు, అధికారులు, వివిధ రంగాల ప్రముఖులు, ధార్మిక సంస్థల ప్రతినిధులు, శ్రీవారి భక్తులు అందరూ తమ కుటుంబ సమేతంగా పాల్గొని, ఈ మహత్తర ఆధ్యాత్మిక వేడుకను విజయవంతం చేసి శ్రీవారి కృపకు పాత్రులు కావాలని సాదరంగా ఆహ్వానిస్తున్నాను. శ్రీవారి దివ్య కృపాకటాక్షాలతో ఖమ్మం నగరం మరింత ఆధ్యాత్మిక వైభవాన్ని సంతరించుకోవాలని, ప్రజలందరూ సుఖశాంతులతో, సుభిక్షంగా ఉండాలని అభిలషిస్తూ మీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

జర్నలిస్టుల సంక్షేమానికి సంపూర్ణ సహకారం - ఎమ్మెల్యే జారె ఆదినారాయణ భరోసా

- జర్నలిస్టుల హక్కుల సాధనకు టీజేఎంయూ సమర శంఖం
- అశ్వారావుపేటలో ఘనంగా ముగిసిన టీజేఎంయు మహాసభలు
- అక్రిడేషన్లతో సంబంధం లేకుండా ఇళ్ల స్థలాలు, హెల్త్‌కార్డులు ఇవ్వాలి
- యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఇనుపనూరి ప్రభాకర్ డిమాండ్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ములకలపల్లి /అక్టోబర్ 8/ అక్షరం న్యూస్:

ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభంగా నిలుస్తూ, నిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కోసం శ్రమిస్తున్న పాత్రికేయుల హక్కుల పరిరక్షణకు తెలంగాణ జర్నలిస్ట్ మీడియా యూనియన్ (టీజేఎంయూ) సమర శంఖం పూరించింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట పట్టణంలోని కెమిలాయిడ్స్ గెస్ట్ హౌస్‌లో గురువారం నిర్వహించిన టీజేఎంయూ నియోజకవర్గ స్థాయి మహాసభలు అపూర్వ ఉత్సాహం, పాత్రికేయుల భారీ ఐక్యత నడుమ అత్యంత విజయవంతంగా ముగిశాయి.

జర్నలిస్టులకు అండగా ఉంటా : ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

ఈ మహాసభకు ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక శాసనసభ్యులు జారె ఆదినారాయణ మాట్లాడుతూ.. సమాజంలో ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య జర్నలిస్టులు కీలక వారధిగా వ్యవహరిస్తున్నారని కొనియాడారు. నియోజకవర్గ పరిధిలోని పాత్రికేయుల సంక్షేమానికి తాను ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటానని స్పష్టం చేశారు. వర్కింగ్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డులు, విద్యా రాయితీలు అందేలా ప్రభుత్వం నుంచి తనవంతు పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. విధి నిర్వహణలో జర్నలిస్టులు ఎదుర్కొనే అక్రమ కేసులు, వేధింపుల విషయంలో తాను వెన్నంటే ఉంటానని భరోసా ఇచ్చారు. నిజాన్ని నిర్భయంగా సమాజం ముందుకు తీసుకురావాలని, ప్రజా సమస్యలపై ప్రభుత్వానికి దిశానిర్దేశం చేసే విధంగా కలాలకు పదును పెట్టాలని ఎమ్మెల్యే సూచించారు.

వాస్తవాలను వెలికితీయడమే జర్నలిజం: జూపల్లి రమేష్ బాబు

అశ్వారావుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు మాట్లాడుతూ సమాజ హితం కోసం నిస్వార్థంగా పనిచేసే జర్నలిస్టులను ప్రభుత్వాలు పూర్తిస్థాయిలో ఆదుకోవాలని కోరారు. వార్తలు రాసే సమయంలో వాస్తవాలను క్షుణ్ణంగా పరిశీలించి ప్రచురించడం ద్వారా సమాజంలో ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పడుతుందని, సమస్య ఉన్నచోట రాజీలేని పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.

అర్హులైన ప్రతి జర్నలిస్టుకూ సంక్షేమ పథకాలు దక్కాలి: ఇనుపనూరి ప్రభాకర్

టీజేఎంయూ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు ఇనుపనూరి ప్రభాకర్ మాట్లాడుతూ.. ఎన్నికల ముందు జర్నలిస్టులకు ఎన్నో హామీలు ఇచ్చి, గెలిచిన తర్వాత విస్మరించడం పాలకులకు పరిపాటిగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులలో చిన్న, పెద్ద అనే వ్యత్యాసాలు సృష్టించి ప్రభుత్వాలు కాలయాపన చేయడం తగదన్నారు. అక్రిడేషన్లతో సంబంధం లేకుండా అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు, డబుల్ బెడ్రూం ఇళ్లు, పింఛన్లు, హెల్త్‌కార్డులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. చిన్న పత్రికల మనుగడ కోసం ప్రభుత్వ ప్రకటనలను సమానంగా కేటాయించాలని, ప్రతి జిల్లాకు రెండు చొప్పున అక్రిడేషన్లు మంజూరు చేయాలని కోరారు. జర్నలిస్టుల సమస్యలు, వారు ఎదురుకుంటున్న కేసులపట్ల అండగా టీజేఎంయూ యూనియన్ అండగా ఉంటుందని, త్వరలో భద్రాద్రి జిల్లాలో వర్కింగ్ జర్నలిస్టులకు న్యూస్ పట్ల ట్రైనింగ్ నిర్వహిస్తారని ప్రతీ ఒక్కరూ ముందుకు రావాలని అన్నారు. అక్రిడేషన్ ఉన్న వారే జర్నలిస్టు లు కాదని, వర్కింగ్ జర్నలిస్టులు కూడా జర్నలిస్టులనే ఎవరికీ బయపడాల్సిన పనిలేదని, నిరంతరం ప్రజలకోసం, మన యూనియన్ సభ్యులకోసం మనమంతా అండగా ఉండాలని, భద్రాద్రి జిల్లా లో అన్నీ నియోజకవర్గంలో మహాసభలు నిర్వహించి, భద్రాద్రి జిల్లాలో అదిపెద్ద మీటింగ్ ఏర్పాటు చేస్తామని ప్రతీ ఒక్కరూ సహకరించాలని అన్నారు. నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్ ఇండియా ఎన్ యు జె ఐ అనుబంధ సంస్థగా భవిష్యత్తులో జర్నలిస్టుల హక్కుల కోసం పెద్దఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని, పాత్రికేయులంతా ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభలో టీజేఎంయూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు సామల ప్రవీణ్ కుమార్, కోశాధికారి ఏఎం కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ పాతగట్ల రవి, ఖమ్మం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ ప్రణీత్ కుమార్, నాయకులు జి. రాజశేఖర్, రవి, శ్రీమన్నారాయణలతో పాటు నియోజకవర్గాల నుంచి పెద్ద సంఖ్యలో విలేకరులు, స్థానిక ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు పాల్గొన్నారు.





శ్రమించే చేతులకు గౌరవమే నిజమైన సేవ

పారిశుధ్య కార్మికులకు బీజేపీ సంధ్యారాణి ఘన సత్కారం

కాళ్లు కడిగి గౌరవం.. అనంతరం సహపంక్తి భోజనం

జ్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 8 పెద్దపల్లి

జిల్లా అక్షరం న్యూస్



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న సేవా సంకల్ప అభియాన్‌లో భాగంగా జనగామ మండలంలో పారిశుధ్య కార్మికులకు బీజేపీ శ్రేణులు ఘనంగా సత్కారం నిర్వహించారు. బీజేపీ లేబర్ సెల్ పెద్దపల్లి జిల్లా కన్వీనర్ తడగొండ నర్సయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కార్మికుల కాళ్లు కడిగి గౌరవం చాటడంతో పాటు వారితో కలిసి సహపంక్తి భోజనం చేశారు.కార్యక్రమానికి బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కందుల సంధ్యారాణి ముఖ్య అతిథిగా హాజరై పారిశుధ్య కార్మికులను సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య పరిరక్షణతో పాటు గ్రామాలు, పట్టణాలను పరిశుభ్రంగా ఉంచడంలో పారిశుధ్య కార్మికుల పాత్ర ఎంతో కీలకమన్నారు. తెల్లవారుజామునే విధులకు హాజరై ఎండ, వాన, చలి అనే తేడా లేకుండా ప్రజల కోసం నిరంతరం శ్రమిస్తున్న వారి సేవలు వెలకట్టలేనివని పేర్కొన్నారు.పారిశుధ్య కార్మికుల శ్రమను గుర్తించి గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని కందుల సంధ్యారాణి అన్నారు. వారి పట్ల కృతజ్ఞతను చాటేందుకు కాళ్లు కడిగి సన్మానించడం తమకు సంతోషంగా ఉందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చిన సేవాభావం, స్వచ్ఛత, సమాజ సేవ స్ఫూర్తితో సేవా సంకల్ప అభియాన్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. సమాజం కోసం నిస్వార్థంగా పనిచేస్తున్న వివిధ వర్గాల సేవలను గుర్తించి గౌరవించడమే ఈ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమన్నారు.శ్రమించే చేతులకు గౌరవం ఇవ్వడమే నిజమైన సేవ అని ఆమె పేర్కొన్నారు. పారిశుధ్య కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంపై ప్రభుత్వాలు మరింత దృష్టి సారించాలని బీజేపీ నాయకులు కోరారు. కార్మికుల సేవలను సమాజం గుర్తించడం ద్వారా శ్రమ పట్ల గౌరవ భావన మరింత పెరుగుతుందని అన్నారు.పారిశుధ్య కార్మికులను గుర్తించి సత్కరించే కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన బీజేపీ లేబర్ సెల్ పెద్దపల్లి జిల్లా కన్వీనర్ తడగొండ నర్సయ్యను కందుల సంధ్యారాణి అభినందించారు. కార్యక్రమంలో జనగామ మండల అధ్యక్షుడు గుండబోయిన భూమయ్య, లక్ష్మీనగర్ మండల అధ్యక్షురాలు ఊరగొండ అపర్ణ, ఎస్సీ మోర్చా పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు మచ్చ విశ్వాస్, జిల్లా మహిళా మోర్చా జనరల్ సెక్రటరీ సులువ పద్మ, బీజేపీ పెద్దపల్లి జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు ఎల్తూరి సరిత, జిల్లా లేబర్ సెల్ కో-కన్వీనర్ ఎల్తూరి రాజయ్య, కోడూరి రమేష్, జనగామ సాగర్, మాదరబోయిన రాకేష్, కొట్టే నరేష్, జక్కన బాలు, జక్కుల ప్రవీణ్, పద్మ, రామగిరి నరేష్, సాతిరి గంగరాజు, బియ్యాల మహేందర్, శిలారపు కళ్యాణ్, జనగామ శివరాం, మీస వికాస్, జనగామ సాగర్, ఇరుగురాళ్ల శివకుమార్, దెబ్బట కమలాకర్, నడిగోట్టు రాజేందర్, అంకరి భరత్ తదితరులు పాల్గొన్నారు.

బి.ఆర్.ఓ.యూ 27వ స్నాతకోత్సవంలో మద్దెల ప్రశాంత్ కు గోల్డ్ మెడల్

మంచిర్యాల జిల్లా/ మందమర్రి, అక్టోబర్ 8/అక్షరం న్యూస్ -:

మందమర్రి పట్టణంలోని విద్యానగర్‌లోని రాజన్నల వాడకు చెందిన మద్దెల విజయలక్ష్మి, కీర్తిశేషులు నాగయ్య యాదవ్ దంపతుల కుమారుడు మద్దెల ప్రశాంత్, డా. బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ నిర్వహించిన 27వ స్నాతకోత్సవంలో బంగారు పతకం అందుకున్నారు. హైదరాబాద్‌లోని విశ్వవిద్యాలయ ప్రాంగణంలోని భవనం వెంకట్రామ్ ఆడిటోరియంలో నిర్వహించిన స్నాతకోత్సవ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా ప్రశాంత్ ఈ బంగారు పతకాన్ని అందుకున్నారు. బ్యాచిలర్ ఆఫ్ లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్ కోర్సులోని అన్ని సబ్జెక్టులను ఒకేసారి పూర్తి చేసి, ప్రథమ శ్రేణిలో అత్యధిక మార్కులు సాధించినందుకు ప్రశాంత్‌కు ఈ బంగారు పతకం లభించింది. ప్రస్తుతం ఆయన కేంద్ర ప్రభుత్వ శాఖలో గెజిటెడ్ అధికారి హోదాలో ఇంజనీర్‌గా విధులు నిర్వహిస్తున్నారు.ప్రశాంత్‌కు ఇద్దరు అన్నయ్యలు ఉన్నారు. పెద్ద అన్నయ్య హైకోర్టు న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తుండగా, మరో అన్నయ్య హైదరాబాద్‌లో పోలీస్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఆయన తండ్రి కీర్తిశేషులు నాగయ్య యాదవ్ సింగరేణి సంస్థలో కోల్ ఫిల్లర్‌గా పనిచేసేవారు. తండ్రి మరణానంతరం కుటుంబ బాధ్యతలను తల్లి మద్దెల విజయలక్ష్మి భుజాన వేసుకున్నారు. చిన్న దుకాణాన్ని నిర్వహిస్తూ కుటుంబాన్ని పోషించడంతో పాటు, తన పిల్లలను కష్టపడి చదివించారు. తల్లి అందించిన ప్రోత్సాహం, పట్టుదల ప్రశాంత్ విద్యాభ్యాసంలో కీలక పాత్ర పోషించాయి. సాధారణ కుటుంబ నేపథ్యం నుంచి వచ్చిన ప్రశాంత్, కుటుంబ పరిస్థితులను అధిగమిస్తూ విద్యపై దృష్టి సారించారు. వృత్తిపరమైన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూనే ఉన్నత విద్యలో ప్రతిభ కనబరిచి బంగారు పతకం సాధించడం కుటుంబ సభ్యులు, స్నేహితులు, శ్రేయోభిలాషులకు గర్వకారణంగా నిలిచింది. విద్యపై ఆసక్తి, కష్టపడే తత్వం, వృత్తిపరమైన బాధ్యతలతో పాటు ఉన్నత విద్యను కొనసాగిస్తూ సాధించిన ఈ విజయం యువతకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. ప్రశాంత్ భవిష్యత్తులో విద్య, వృత్తి రంగాల్లో మరిన్ని ఉన్నత విజయాలు సాధించాలని కుటుంబ సభ్యులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు ఆకాంక్షించారు.



యాసంగిలో తక్కువ నీటితో సాగయ్యే ప్రత్యామ్నాయ పంటలను ఎంచుకోవాలి - జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

సూపర్ ఎల్‌నినో ప్రభావంతో తక్కువ వర్షపాతం.. గణనీయంగా తగ్గిన భూగర్భ జలాలు..

ప్రాజెక్టులు, చెరువుల్లో పరిమిత నీటి నిల్వలు.. త్రాగునీటికి ప్రాధాన్యత ఇవ్వాలి.

కాలువల ద్వారా యాసంగి సాగుకు నీటి విడుదలకు అవకాశం లేదు..

వరి వంటి అధిక నీటి అవసరమయ్యే పంటలకు బదులుగా ఆరుతడి పంటలు సాగు చేయాలి..

బోరుబావుల్లోనూ తగ్గిన నీటి లభ్యత.. నీటి పొదుపు పద్ధతులు పాటించాలి..

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 8

(అక్షరం న్యూస్)

యాసంగి సీజన్‌లో నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని రైతులు పంటల ప్రణాళికను ముందుగానే సిద్ధం చేసుకోవాలని, అధిక నీటి అవసరమయ్యే వరి వంటి పంటలకు బదులుగా తక్కువ నీటితో సాగయ్యే ప్రత్యామ్నాయ పంటలను ఎంచుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సూపర్ ఎల్‌నినో పరిస్థితుల ప్రభావంతో ఖమ్మం జిల్లాలో ఈ ఏడాది సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదైందని, ఫలితంగా గత ఏడాదితో పోలిస్తే భూగర్భ జలమట్టాలు గణనీయంగా తగ్గిపోయాయని తెలిపారు.

నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని పంటల ఎంపిక :

జిల్లాలో ఈ ఏడాది వర్షపాతం లోటుగా నమోదవడంతో పాటు ప్రధాన, మధ్య తరహా ప్రాజెక్టులు, చెరువులు, కుంటలు ఆశించిన స్థాయిలో నిండలేదని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న నీటి నిల్వలు పరిమితంగా ఉన్నందున యాసంగిలో సాగునీటి అవసరాలను తీర్చడం సవాలుగా మారే పరిస్థితి ఉందన్నారు. రైతులు తమ వద్ద అందుబాటులో ఉన్న నీటి వనరులను ముందుగానే అంచనా వేసుకుని, ఆ నీటికి అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకోవాలని సూచించారు.

కాలువ నీటిపై ఆధారపడి పంటలు సాగు చేయవద్దు:

ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు చాలా తక్కువగా ఉన్నందున యాసంగి పంటలకు కాలువల ద్వారా సాగునీరు విడుదల చేసే అవకాశం లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. కాలువ నీరు వస్తుందనే అంచనాతో అధిక నీటి అవసరమయ్యే పంటలను సాగు చేసి చివరి దశలో నీటి కొరతను ఎదుర్కొనే పరిస్థితి రాకుండా రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రస్తుతం ఉన్న పరిమిత నీటి నిల్వలను భవిష్యత్తులో త్రాగునీటి అవసరాలకు వినియోగించాల్సిన పరిస్థితి ఉందని తెలిపారు. వేసవిలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ఇప్పటి నుంచే నీటి వనరులను సంరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.

వరి సాగుకు బదులుగా ఆరుతడి పంటలకు ప్రాధాన్యత :

యాసంగిలో అధిక నీటి అవసరమయ్యే వరి పంట సాగును రైతులు సాధ్యమైనంత వరకు తగ్గించాలని కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా బోరుబావుల నీటిపై ఆధారపడి విస్తృతంగా వరి సాగు చేయడం వల్ల భూగర్భ జలాలపై మరింత ఒత్తిడి ఏర్పడే అవకాశం ఉందన్నారు.
వరి స్థానంలో తక్కువ నీటితో సాగయ్యే పప్పుధాన్యాలు, పొద్దుతిరుగుడు వంటి ఆరుతడి పంటలను సాగు చేయాలని సూచించారు. కంది, పెసర, మినుము, శనగ, పొద్దుతిరుగుడు, నువ్వులు వంటి పంటలను ప్రాంతాలనుకూలంగా, నేల స్వభావం, నీటి లభ్యతకు అనుగుణంగా ఎంచుకోవాలని తెలిపారు.

పంటల ఎంపికలో నీటి లభ్యతను అంచనా వేసుకోవాలి:

రైతులు యాసంగి పంటలను ఎంపిక చేసుకునే సమయంలో తమ పొలానికి అందుబాటులో ఉన్న నీటి వనరు, బోరు బావి సామర్థ్యం, నీటి నిల్వలు, పంట కాల వ్యవధి, నేల స్వభావం, మార్కెట్‌లో డిమాండ్, తదితర అంశాలను పరిగణనలోకి తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. పంట పూర్తయ్యే వరకు అవసరమయ్యే నీటి పరిమాణాన్ని ముందుగానే అంచనా వేసుకోకుండా అధిక నీటి అవసరమయ్యే పంటలను సాగు చేయవద్దని తెలిపారు.

భూగర్భ జలాలను సంరక్షించుకోవాలి:.

గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది బోరు బావుల్లో నీటి లభ్యత కూడా గణనీయంగా తగ్గిందని కలెక్టర్ పేర్కొన్నారు. ఇప్పటికే తక్కువగా ఉన్న భూగర్భ జలాలను అధికంగా తోడటం వల్ల వేసవి కాలంలో త్రాగునీటి అవసరాలకు కూడా ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందన్నారు.బోరుబావుల నీటిని విచక్షణారహితంగా వినియోగించకుండా, పంటలకు అవసరమైన మేరకే నీటిని వినియోగించాలని రైతులకు సూచించారు. నీటి వృథాను అరికట్టి, అందుబాటులో ఉన్న నీటిని సమర్థవంతంగా వినియోగించుకోవాలని తెలిపారు.

సూక్ష్మ నీటిపారుదల పద్ధతులను వినియోగించాలి:

తక్కువ నీటితో అధిక ప్రయోజనం పొందేందుకు డ్రిప్, స్ప్రింక్లర్ వంటి సూక్ష్మ నీటిపారుదల పద్ధతులను రైతులు వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. పొలాల్లో నీటి వృథాను తగ్గించే పద్ధతులను పాటించాలని, అవసరమైన మేరకు మాత్రమే నీటిని అందించాలని తెలిపారు.

పంటల మార్పిడితో నేల ఆరోగ్యం, నీటి సంరక్షణ:

పప్పుధాన్యాలు వంటి ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయడం ద్వారా నీటి వినియోగాన్ని తగ్గించడంతో పాటు పంటల మార్పిడి ద్వారా నేల ఆరోగ్యాన్ని మెరుగు పరుచుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. పంటల వైవిధ్యాన్ని పెంచడం ద్వారా ఒకే పంటపై ఆధారపడే పరిస్థితిని తగ్గించవచ్చన్నారు.

రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలి:

యాసంగిలో తక్కువ నీటితో సాగయ్యే ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులను ప్రోత్సహించేందుకు వ్యవసాయ శాఖ అధికారులు గ్రామాల వారీగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. రైతు వేదికలు, గ్రామ సభలు, రైతు సమావేశాల ద్వారా నీటి లభ్యత, పంటల ఎంపిక, ప్రత్యామ్నాయ పంటల సాగు, నీటి పొదుపు పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. మండలాల వారీగా నీటి లభ్యతను అంచనా వేసి, దానికి అనుగుణంగా పంటల ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు. వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులతో సమన్వయం చేసుకుంటూ ప్రతి గ్రామంలో తక్కువ నీటి అవసరమయ్యే పంటల సాగు విస్తీర్ణాన్ని పెంచేలా చర్యలు చేపట్టాలని తెలిపారు.

త్రాగునీటికి అత్యధిక ప్రాధాన్యత:

ప్రస్తుతం అందుబాటులో ఉన్న పరిమిత నీటి వనరులను భవిష్యత్తులో త్రాగునీటి అవసరాలకు కూడా వినియోగించాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. వేసవిలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ఇప్పటి నుంచే నీటి సంరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. వ్యవసాయంతో పాటు ప్రజల త్రాగునీటి అవసరాలను కూడా దృష్టిలో ఉంచుకుని నీటి వినియోగంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు.



రైతులు వ్యవసాయ శాఖ సూచనలు పాటించాలి:

యాసంగి సీజన్‌లో రైతులు వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు పాటిస్తూ తమ పొలాలకు, నీటి లభ్యతకు అనుగుణమైన పంటలను ఎంచుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు. అధిక నీటి అవసరమయ్యే వరి వంటి పంటలపై ఆధారపడకుండా పప్పు ధాన్యాలు, పొద్దుతిరుగుడు వంటి తక్కువ నీటితో సాగయ్యే ఆరుతడి పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రతి నీటి చుక్కను సంరక్షిస్తూ, భవిష్యత్తులో సాగునీరు, త్రాగునీటి కొరత తీవ్రతరం కాకుండా రైతులు, ప్రజలు, సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ క్రీడలకు ఎంపికైన

విద్యార్థులను అభినందించిన సర్పంచ్ సంధ్యా కుమార్





పెద్దపల్లి ఓదెల అక్టోబర్ 08(అక్షరం న్యూస్)

ఓదెల మండలంలోని కనగర్తి. దాసరి పద్మ హన్మయ్య ప్రభుత్వ పాఠశాలకు చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ క్రీడలకు ఎంపికైన విద్యార్థులను సర్పంచ్ చొప్పరి సంధ్య కుమార్ ముదిరాజ్ అభినందించారుఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూఎక్కడ ఏ పోటీలు జరిగిన కనగర్తి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు విజయం సాధిస్తారని పేర్కొన్నారు అదేవిధంగా చదువుతోపాటు క్రీడలు కూడా ముఖ్యమని క్రీడల్లో ఓదెల మండలం లోని కనగర్తి విద్యార్థులు టాప్ లిస్టులో ఉన్నారని పేర్కొన్నారు ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ పాఠశాల కు చెందిన కాలవేన వరుణ్ తూడి సిద్ధి వినాయక్ దామ జయ శ్రీ మహిదాలు క్రీడల్లో ఎంతో రాణిస్తున్నారని మరింత ఉత్సాహంతో ఆడి ప్రపంచ స్థాయి క్రీడలకు ఎన్నిక కావాలని కోరుకుంటూ వారికి ప్రత్యేక అభినందనలు అన్నారుఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు సర్పంచ్ ఉప సర్పంచ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

వీబీజీ రామ్ జీ పథకంతో గ్రామాల అభివృద్ధి
సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మీ

- మూకమామిడిలో వీబీజీ రామ్ జీ పథకంలో ఫామ్ పాండ్ ప్రారంభం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ములకలపల్లి/అక్టోబర్ 8 /అక్షరం న్యూస్:

ములకలపల్లి మండలం లో మూకమామిడి గ్రామ పంచాయతీ పరిధిలో వీబీజీ రామ్ జీ (వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ గార్ అండ్ ఆజీవికా మిషన్) పథకంలో భాగంగా ఫామ్ పాండ్ పనులను సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మీ ప్రారంభించారు.గ్రామంలో ఉపాధి హామీ కూలీలతో ఫామ్ పాండ్ తవ్వకం పనులను సర్పంచ్ కొబ్బరికాయ కొట్టి లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా కూలీలకు పని ముట్లు అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మీ మాట్లాడుతూ.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న వీబీజీ రామ్ జీ పథకం ద్వారా గ్రామంలో అభివృద్ధి పనులతో పాటు కూలీలకు ఉపాధి కల్పిస్తున్నాం.ఫామ్ పాండ్ ల వల్ల భూగర్భ జలాలు పెరిగి రైతులకు ఎంతో మేలు జరుగుతుంది.అర్హులైన ప్రతి కూలీకి 125 రోజుల పని కల్పించేలా చర్యలు తీసుకుంటాం.కూలీలు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టిపి తాటి సత్యం ఉపాధి హామీ సిబ్బంది గడ్డం వెంకటేష్,కిసారి గోపాల రావు,రామాంజోగి,రాజబాబు,రవి మరియు గ్రామ పెద్దలు,మహిళా కూలీలు తదితరులు పాల్గొన్నారు.

రాచన్నగూడెం సమస్యల పరిష్కారానికి కృషి

- ఎమ్మెల్యే జారె



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /ములకలపల్లి/ అక్టోబర్ 8 /అక్షరం న్యూస్:

రాచన్నగూడెం గ్రామపంచాయతి పరిధిలోని ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అశ్వారావుపేట శాసన సభ్యులు జారె ఆదినారాయణ హామీ ఇచ్చారు. గురువారం గండుగులపల్లి లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో రాచన్నగూడెం సర్పంచ్ మడకం విజయ ఆయనను మర్యాదపూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా గ్రామ పంచాయతీలో నెలకొన్న పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోయారు.ముఖ్యంగా గ్రామాలలో అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని,అలాగే ఇండ్ల స్థలాల సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని సర్పంచ్ వినతిపత్రం అందజేసినారు.దీనిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ త్వరలోనే రాచన్నగూడెం పంచాయతీలో క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలను స్వయంగా పరిశీలించి పరిష్కరిస్తానని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మడకం విజయతో పాటు జగన్నాధపురం మాజీ ఎంపీటీసి సున్నం సునీత పాల్గొన్నారు.

రైల్వే ఆర్ఓబి వలన పలు భవనాలకు ఇబ్బంది కలగకుండా చూడాలని డిప్యూటీ తహసిల్దార్ కు వినతి



పెద్దపల్లి ఓదెల అక్టోబర్ 08 (అక్షరం న్యూస్)

ఓదెల మండలం పోత్కపల్లి గ్రామంలో నిర్మించనున్న ఆర్ఓబీ పనులపై గ్రామస్థులు గురువారం నయాబ్ తహశీల్దార్ మహమ్మద్ షఫీకి వినతి పత్రం అందజేశారు. ఆర్ఓబీ నిర్మాణంతో పీహెచ్సీ, ఆయుర్వేద వైద్యశాల, యోగా కేంద్రం, మహిళా భవనం, పట్టా భూములు, ఇళ్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పనులు చేపట్టాలని కోరారు. గ్రామ ప్రజల ప్రయోజనాలు, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని నిర్మాణ ప్రణాళిక రూపొందించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలకు నష్టం కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాచర్ల శంకర్‌గౌడ్, సిరిశెట్టి మహేష్, సిరిశెట్టి శ్రీనివాస్, ఎండీ సలీం, ఎండీ బాబా, సిరిశెట్టి చిన్న శ్రీను, ఎండీ తౌహీద్, ఎండీ దస్తగిరి పాల్గొన్నారు.

కొత్త హెచ్ఓపీ ఫయాజ్ తయ్యబ్‌కు బీఎంఎస్ కార్మిక సంఘం స్వాగతం



జ్యోతినగర్, ఎన్టీపీసీ అక్టోబర్ 8 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ : ఎన్టీపీసీ రామగుండం--తెలంగాణ నూతన ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, హెడ్ ఆఫ్ ప్రాజెక్ట్ ఫయాజ్ తయ్యబ్‌ను ఎన్టీపీసీ రామగుండం గుర్తింపు యూనియన్ బీఎంఎస్ అనుబంధ ఎన్టీపీసీ కార్మిక సంఘ నాయకులు గురువారం ఏడీఎం భవనంలో కలిసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఫయాజ్ తయ్యబ్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.నూతన హెచ్ఓపీగా బాధ్యతలు స్వీకరించిన ఫయాజ్ తయ్యబ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి కార్మిక సంఘం నాయకులు పరిచయం చేసుకున్నారు. సంస్థ అభివృద్ధితో పాటు కార్మికుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇవ్వాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గుర్తింపు యూనియన్ బీఎంఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎన్. సాగర్ రాజు, సత్యనారాయణ రెడ్డి, నరసింహారెడ్డి, బాలయ్య, రవీందర్ రెడ్డి గాండ్ల కొమురయ్య బాదే అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

టీవీ గ్రహీత గ్రామాలకు అవార్డు ప్రధానం



పెద్దపల్లి ఓదెల అక్టోబర్ 08 (అక్షరం న్యూస్)

టి బి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఓదెల మండలంలోని గ్రామాలకు టిబి రహిత గ్రామాలుగా అవార్డు రావడం జరిగిందని వైద్యాధికారి డాక్టర్ అనుదీప్ తెలిపారు. కార్యక్రమంలో భాగంగా గోల్డ్ బంగారు కేటగిరీలో మండలంలోని ఉప్పరపల్లి, పిట్టల ఎల్లయ్యపల్లి మరియు కాంస్య క్యాటగిరిలో గుండ్లపల్లి . కొమిర .రూప్ నారాయణపేట. తండా గ్రామాలు చోటు దక్కించుకున్నాయి. పెద్దపల్లి లోని కలెక్టరేట్లో జరిగిన సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ జిల్లా వైద్యాధికారి చేతుల మీదుగా వైద్యాధికారులు, ఆయా గ్రామాల సర్పంచులు, సెక్రటరీలు అవార్డు పందుకున్నారు.

గురుపూజోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులకు ఘన సన్మానం



కరీంనగర్/హుజురాబాద్/అక్టోబర్ 08/అక్షరం న్యూస్: గురుపూజోత్సవాన్ని పురస్కరించుకుని లయన్స్ క్లబ్ ఆఫ్ హుజురాబాద్ ఆధ్వర్యంలో హుజురాబాద్ మండలంలోని ఉపాధ్యాయులకు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హుజురాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ రొంటాల సుహాసిని మనోజ్ రావు, మండల విద్యాధికారి శ్రీనివాస్ హాజరై ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. విద్యార్థులకు విద్యాబోధనతో పాటు మంచి విలువలు, క్రమశిక్షణ, సామాజిక బాధ్యతలను నేర్పిస్తూ భవిష్యత్ తరాలను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. గురువులను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.లయన్స్ క్లబ్ ఆఫ్ హుజురాబాద్ అధ్యక్షులు సోమేశ్వర్, కార్యదర్శి విజయ్ కుమార్, కోశాధికారి శబ్దప్రకాష్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించి ఘనంగా అభినందించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

నూతన ఈడీ ఫయాజ్ తయ్యబ్‌కు మజ్దూర్ యూనియన్ ఘన స్వాగతం



జ్యోతినగర్, ఎన్టీపీసీ అక్టోబర్ 8 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్: ఎన్టీపీసీ రామగుండం, తెలంగాణ నూతన ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, హెడ్ ఆఫ్ ప్రాజెక్ట్‌గా బాధ్యతలు స్వీకరించిన ఫయాజ్ తయ్యబ్‌ను ఐఎన్టీయూసీ అనుబంధ ఎన్టీపీసీ మజ్దూర్ యూనియన్ ప్రతినిధులు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సత్కరించి నూతన ఈడీకి ఘన స్వాగతం పలికారు.ఎన్టీపీసీ రామగుండం, తెలంగాణ సంస్థాగత కార్యకలాపాలు, కార్మికుల సమస్యల పరిష్కారం తదితర అంశాల్లో నూతన యాజమాన్యంతో సమన్వయంతో ముందుకు సాగేందుకు యూనియన్ ప్రతినిధులు ఆకాంక్ష వ్యక్తం చేశారు. నూతన ఈడీగా బాధ్యతలు స్వీకరించిన ఫయాజ్ తయ్యబ్‌కు అభినందనలు తెలియజేస్తూ ఆయన పదవీకాలం విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో మజ్దూర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి వేముల కృష్ణయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ సంధినేని గోపాల్‌రావు, అదనపు ప్రధాన కార్యదర్శి ఆరేల్లి సత్యనారాయణ, కొలని వెంకట్‌రెడ్డి, కోశాధికారి ఎం. శ్రీనివాస్‌తో పాటు కార్యవర్గ సభ్యులు పెగడాపల్లి కిశోర్, గోశిక మల్లేష్, టీ. వెంకటేశ్వర్లు, ఎస్. రాజేశ్వర్‌రావు, కే. మధుసూదన్‌రావు, బొద్దున రాజేశం, కారెంగుల శ్రీనివాస్, దాడి మురళి, ఇదునూరి కుమారస్వామి, ఇదునూరి నరేష్, మేకల సుధీర్, మేకల అవినాష్, బుర్ర రాజయ్య, బొడ్డుపల్లి మల్లేశం, ఓడేం శ్రీనివాస్, మంజిత్‌కుమార్, కేవీ. రమణ, సుబ్బారాయుడు, జిలాని, బండ శ్రీనివాస్‌రావు, ఎండీ. పాషా, దబ్బేట శ్రీనివాస్, దమ్మల శ్రీనివాస్, కొలని శ్రీనివాస్‌రెడ్డి, రాసపల్లి సంపత్, చిలుముల శంకర్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి వేముల కృష్ణయ్య కార్యక్రమానికి హాజరై విజయవంతం చేసిన యూనియన్ నాయకులు, కార్యకర్తలు, సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఇందిరమ్మ కాలనీలో ఇంటి గేట్‌కు నిప్పంటించిన కేసులో ఇద్దరి అరెస్ట్

జ్యోతినగర్, ఎన్టీపీసీ అక్టోబర్ 8 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్: ఇంటి గేట్‌కు నిప్పంటించి ఆస్తి నష్టం కలిగించేందుకు ప్రయత్నించిన కేసులో ఇద్దరు నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎన్టీపీసీ ఎస్సై బి. వెంకటస్వామి తెలిపారు.పోలీసుల వివరాల ప్రకారం.. ఇందిరమ్మ కాలనీకి చెందిన మేకల వసంత కుమారుడు లవన్‌తో బండి సురేష్ అలియాస్ కోడి (32), ధర్మారపు సాయి చరణ్ అలియాస్ బన్నీ (27)లకు గొడవ జరిగింది. ఈ నేపథ్యంలో లవన్ ఇంటిని తగులబెడతామని నిందితులు బెదిరించినట్లు తెలిపారు. అనంతరం ఈ నెల 4న ఇద్దరు నిందితులు ద్విచక్ర వాహనంపై లవన్ ఇంటి వద్దకు చేరుకుని అక్రమంగా ప్రహరీలోకి ప్రవేశించారు.ఇంటి చుట్టూ పెట్రోల్ పోసి, గేట్‌కు నిప్పంటించి అక్కడి నుంచి వెళ్లేందుకు ప్రయత్నించారు. మంటలను గమనించిన ఫిర్యాదుదారు, ఆమె కుమారుడు ఇంటి నుంచి బయటకు వచ్చి నిందితులను ప్రశ్నించడంతో, ఇద్దరూ అదే ద్విచక్ర వాహనంపై అక్కడి నుంచి పరారైనట్లు పోలీసులు తెలిపారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో నిందితులను గుర్తించి గురువారం అరెస్టు చేశారు. అనంతరం ఇద్దరినీ న్యాయస్థానంలో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై బి. వెంకటస్వామి తెలిపారు.



విద్యార్థి కుటుంబానికి యస్.బి.ఐ.టి. ఆర్థిక చేయూత..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 9 (అక్షరం న్యూస్) యస్.బి.ఐ.టి. కళాశాలకు చెందిన పొనుగంటి శ్రీకాంత్ ఆకస్మిక మృతి పట్ల వారి కుటుంబానికి సానుభూతి తెలుపుతూ ఆర్థిక సహాయంగా

రూ।। 2 లక్షలు కుటుంబ సభ్యులకు గురువారం అందజేసినట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. ద్వితీయ సంవత్సరం కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (ఏఐ అండ్ ఎం.ఎల్) విద్యార్థి అయిన పి. శ్రీకాంత్ గత సంవత్సరం నవంబర్‌లో రోడ్ యాక్సిడెంట్‌కు గురై మృతి చెందడం తమను తీవ్రంగా కలిచి వేసిందని, తల్లి దండ్రులకు ఆర్థిక స్థాలంభన నిమిత్తం తమ కళాశాల తరుపున ఈ ఆర్థిక సహాయం అందించినట్లు తద్వార మృతుడి కుటుంబానికి తమ కళాశాల భరోసాను అందించగలదని కృష్ణ ఆశించారు. గత మూడు సంవత్సరాలుగా తమ కళాశాలలోని విద్యార్థుల ఒంటరి తల్లి లేదా తండ్రి, విద్యార్థుల ఆకస్మిక మృతి వంటి కారణాల వలన కుటుంబం అస్తవ్యస్తం కాకుండ కళాశాల తరుపున ఆదుకునే సదుద్దేశంతో 2లక్షల రూపాయలు అందజేసే కార్యక్రమాన్ని ప్రారంబించినట్లు కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ డా" జి. ధాత్రి తెలిపారు. ఖమ్మం జిల్లా వరద బీభత్సంలో నాయకన్‌గూడెంకు చెందిన విద్యార్థి తల్లి దండ్రులను కోల్పోడం, తండ్రిని కోల్పోయిన విద్యార్థి వంటి పరిస్థితులలో ఇటువంటి సహాయాన్ని గతంలో అందించినట్లు కళాశాల వైస్‌ఛైర్మన్ కె. శ్రీచైతన్య గుర్తుచేశారు. ఏదైనా ప్రకృతి వైపరీత్యాలు, విపత్తుల వల్ల ప్రమాదవశాత్తు తల్లిదండ్రులను కోల్పోయిన విద్యార్థులకు తమ కళాశాల అండగా ఉంటుందని, ఆర్థంతరంగా విద్యకు ఆటంకం కలగకూడదనే సదుద్దేశంతో ఈ పధకాన్ని అవలంభిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా"జి. రాజ్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థి తండ్రి పొనుగంటి శ్రీనుకు గురువారం కళాశాలలో 2లక్షల రూపాయల చెక్‌ను అందించారు . ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా" ఎ.వి.వి. శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

12న వైరా మున్సిపల్ కౌన్సిల్ సమావేశం..



ఖమ్మం/ వైరా టౌన్ అక్టోబర్ 9 (అక్షరం న్యూస్)

వైరా మున్సిపాలిటీ కౌన్సిల్ సమావేశం ఈనెల 12 సోమవారం నిర్వహించనున్నారు. ఇప్పటికే కౌన్సిల్ సమావేశం నిర్వహించవలసిన సమయం గడిచిపోయింది. మున్సిపాలిటీలో ఇటీవల జరిగిన పరిణామాలలో వరుసగా సమావేశం జరగకుండా వాయిదా పడింది .అయితే సోమవారం నాడు ఈ సమావేశాన్ని నిర్వహించేందుకు మున్సిపల్ కమిషనర్ అందరికీ కౌన్సిల్ సమావేశం నిర్వహించే సమాచారం అందజేశారు. ఈసారైనా కౌన్సిల్ సమావేశం సక్రమంగా జరుగుతుందా లేదా అనేది కూడా ఇప్పుడు ఆసక్తికరంగా ఉంది. అయితే కౌన్సిల్ సమావేశంలో కౌన్సిలర్ అందరు పాల్గొని తీర్మానాలను ఏకీభవిస్తారా వ్యతిరేకిస్తారా అనే దానిపై సర్వత్ర ఆసక్తి చోటుచేసుకుంది

అడపా అనిల్ ఆధ్వర్యంలో భారీగా తరలిన కాంగ్రెస్ శ్రేణులు..



ఖమ్మం/తల్లాడ టౌన్ అక్టోబర్ 9 (అక్షరం న్యూస్)

కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన విభాగం నాయకులు, తల్లాడ మండలంలోని నూతనకల్ గ్రామానికి చెందిన అడపా అనిల్ చౌదరి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీగా తరలివచ్చారు. గురువారం అన్నారుగూడెం గ్రామంలో సిరిపురం మేజర్ కు సంబంధించిన సాగర్ జలాలను ప్రారంభించేందుకు సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ఆయన ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన వార్డు మెంబర్లు, రైతులు కాంగ్రెస్ శ్రేణులు భారీగా తరలివచ్చారు. ఈ సందర్భంగా వారందరూ ఎమ్మెల్యేలతో కలిసి ప్రత్యేకంగా మాట్లాడారు. తమ గ్రామాల పరిధిలో సాగర్ జలాలను విడుదల చేసిన ఎమ్మెల్యేకు వారు ధన్యవాదాలు తెలిపారు.





కర్ర పూజతో శరన్నవరాత్రి ఉత్సవాలకు సన్నాహాలు...





- **భవాని యూత్ ఆధ్వర్యంలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలకు ఘనంగా ఏర్పాట్లు...**

సూర్యాపేట /నేరేడుచర్ల/అక్టోబర్ 08 అక్షరం న్యూస్ నేరేడుచర్ల పట్టణంలోని శివాజీ నగర్‌లో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఉత్సవాల్లో భాగంగా భవాని యూత్ ఆధ్వర్యంలో గురువారం కర్ర పూజ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక పూజలు నిర్వహించి ఉత్సవాలు విజయవంతంగా జరగాలని అమ్మవారిని ప్రార్థించారు. శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాల ప్రారంభ కార్యక్రమం ఈ నెల 11వ తేదీ ఆదివారం ఉదయం 11:30 గంటలకు ప్రత్యేక పూజా కార్యక్రమాలతో ప్రారంభం కానుంది. తొమ్మిది రోజుల పాటు వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రతిరోజు అమ్మవారికి ప్రత్యేక పూజలు, అలంకరణలు నిర్వహించడంతో పాటు భక్తులకు దర్శన సౌకర్యం కల్పించనున్నారు.ఉత్సవాల్లో భాగంగా 16వ తేదీ శుక్రవారం సాయంత్రం కుంకుమార్చన, హోమం కార్యక్రమాలను నిర్వహించనున్నారు. అదే రోజు మూలా నక్షత్రం సందర్భంగా చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని చిన్నారులకు అమ్మవారి ఆశీస్సులు అందించాలని,20వ తేదీ మంగళవారం విజయదశమి (దసరా) సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పుష్పాభిషేకం నిర్వహించి, అనంతరం భక్తులకు జమీ ప్రసాదం పంపిణీ చేయనున్నారు. దసరా పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు,అలాగే 21వ తేదీ బుధవారం సాయంత్రం 4 గంటలకు అమ్మవారి ఊరేగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నారు. ఊరేగింపులో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని నిర్వాహకులు కోరారు.శరన్నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో విజయవంతం చేసేందుకు భవాని యూత్ సభ్యులు, స్థానిక యువకులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రతి ఒక్కరూ కుటుంబ సమేతంగా ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని నిర్వా హకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక యువకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పారు.



భూ రీ-సర్వే ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలి





- **జిల్లా కలెక్టర్ అంకిత్**
- **నల్లబండ బోడు రెవెన్యూ పరిధిలో భూ రీ-సర్వేను క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్.**

భద్రాద్రి కొత్తగూడెం/జూలూరుపాడు/అక్టోబర్08/ అక్షరం న్యూస్: మండలంలోనీ నల్లబండ బోడు రెవెన్యూ పరిధిలో జరుగుతున్న భూ రీ-సర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ అంకిత్ గురువారం నాడు పరిశీలించారు. ఈ సందర్భంగా భూ రీ-సర్వే పురోగతి, ఇప్పటివరకు చేపట్టిన సర్వే వివరాలు, గ్రామ సరిహద్దుల నిర్ధారణ తదితర అంశాలను తహసీల్దార్, సర్వేయర్,రెవెన్యూ అధికారులను అడిగి తెలుసుకున్నారునల్లబండ బోడు రెవెన్యూ పరిధిలో మొత్తం 1,426 ఎకరాల భూమి ఉండగా, సుమారు 12.50 కిలోమీటర్ల మేర భూ రీ-సర్వే ప్రక్రియ చేపడుతున్నట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. గ్రామ సరిహద్దులను నిర్ణయిస్తూ సర్వే ప్రక్రియ కొనసాగుతున్నట్లు తెలిపారు. భూ రీ-సర్వేను పకడ్బందీగా నిర్వహించి, భూముల వివరాలు కచ్చితంగా నమోదు చేయడంతో పాటు రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రక్రియను పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.భూ రీ-సర్వే సందర్భంగా ప్రతి భూమికి సంబంధించిన వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, రికార్డులతో సరిపోల్చి నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. సర్వే ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా అవసరమైన సాంకేతిక పద్ధతులను వినియోగించాలని అధికారులను ఆదేశించారు. భూ సరిహద్దుల విషయంలో రైతులకు ఉన్న సందేహాలను క్షేత్రస్థాయిలోనే నివృత్తి చేయాలని సూచించారు. రీ-సర్వే పూర్తయిన అనంతరం భూములకు సంబంధించిన రికార్డులు మరింత స్పష్టంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైతులకు భూ యాజమాన్యానికి సంబంధించిన సమస్యలు తలెత్తకుండా సమన్వయంతో పనిచేయాలని రెవెన్యూ,సర్వే అధికారులను ఆదేశించారు.

అనంతరం గ్రామంలోని రైతులతో కలెక్టర్ మాట్లాడి భూ రీ-సర్వే వల్ల కలిగే ప్రయోజనాలు, వారి భూముల వివరాలు, సాగు చేస్తున్న పంటలు తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతు భూక్యా పంతులు తనకు రెండు ఎకరాల భూమి ఉందని, అందులో ఒక ఎకరంలో పత్తి, మరో ఎకరంలో మిర్చి సాగు చేస్తున్నట్లు కలెక్టర్‌కు వివరించారు.తన కుమారులు తనను పట్టించుకోవడం లేదని, వృద్ధాప్య పింఛన్ కోసం ఎంపీడీవో కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నట్లు రైతు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన కలెక్టర్ సంబంధిత అధికారులు వెంటనే దరఖాస్తును పరిశీలించి, అర్హత మేరకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతుల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని అధికారులకు కలెక్టర్ సూచించారు.ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట జూలూరుపాడు తహసీల్దార్ శ్రీనివాస్, సర్వేయర్, సర్పంచ్ జి. సింధు, రైతులు, సర్వే సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వైరా-తల్లాడ రోడ్డుపై రోడ్డు ప్రమాదం..

- **ఆర్‌టీసీ బస్సును ఢీకొన్న కారు.. తప్పిన ముప్పు**

ఖమ్మం/ వైరా టౌన్ అక్టోబర్ 9 (అక్షరం న్యూస్)



వైరా - తల్లాడ ప్రధాన రహదారిపై తల్లాడలోని ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ సమీపంలో గురువారం ఒక కారు, ఆర్‌టీసీ బస్సును ఢీకొన్నాయి. ఈ ఘటనలో కారు ముందు భాగం పాక్షికంగా ధ్వంసమైంది. ప్రమాద సమయంలో కారులో ఇద్దరు ప్రయాణికులు ఉన్నారు. అయితే కారులో ఉన్న వారికి ఎటువంటి గాయాలు కాకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరిస్తున్నారు.



ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డిపై లాఠీచార్జ్‌ను ఖండించిన మంత్రి పొంగులేటి..

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 9 (అక్షరం న్యూస్)



ఖమ్మం: ఢిల్లీలో ఇండియా కూటమి నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డిపై పోలీసులు లాఠీచార్జ్ చేయడాన్ని రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్రంగా ఖండించారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం నిర్వహించిన నిరసనలో ఎంపీ పాల్గొని, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీతో కలిసి జంతర్‌మంతర్ వైపు వెళ్తున్న సమయంలో పోలీసులు లాఠీచార్జ్ చేయడంతో రఘురాం రెడ్డి గాయపడినట్లు మంత్రి పేర్కొన్నారు.ప్రజా ప్రతినిధిపై ఈ విధంగా లాఠీచార్జ్ చేయడం బాధాకరమన్నారు. ఓటు హక్కు అంశంపై ప్రతిపక్షాలు చేపట్టిన పోరును అడ్డుకోవడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని ఈమేరకు గురువారం ఓ ప్రకటన లో పేర్కొన్నారు.

ఎంపీ రఘురామ్ రెడ్డి పైన దాడి చేసి అరెస్టు చేయడం అప్రజాస్వామికం...

- **తీవ్రంగా ఖండించిన జిల్లా కాంగ్రస్ నాయకులు పరికపల్లి శ్రీను**



ఖమ్మం/ వైరా అక్టోబర్ 9 (అక్షరం న్యూస్)

ఓట్ల తొలగింపు, ఓట్ల చోరీ, ఎస్ఐ ఆర్ ప్రక్రియలో జరుగుతున్న అక్రమాలు, అవకతవకలపై ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష నాయకులను అరెస్ట్ చేయడం కేంద్ర ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనం .ప్రజాస్వామ్య పద్ధతిలో శాంతియుతంగా నిరసన తెలుపుతున్న రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రా, ఇండియా కూటమి ఎంపీ రఘురామ్ రెడ్డి ని మరియు ఎంపీలను అడ్డుకోవడం తీవ్రంగా ఖండిస్తున్నాను.ఓట్ల అక్రమాలపై సమాధానం చెప్పాల్సిన కేంద్ర ప్రభుత్వం, ప్రశ్నిస్తున్న వారిపై అణచివేతకు పాల్పడటం దుర్మార్గం. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కును ఎవరూ అణచివేయలేరు .ఓట్లను కాపాడుకోవడం.. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడం కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతుంది.సీఈసీ జ్ఞానేశ్వర్ కుమార్ నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాలినిడిమాండ్ చేశారు.

కోమాళ్ళ పశు వైద్యశాలను తనిఖీ

- **జిల్లా పశుసంవర్ధక శాఖ ఏడి అశోక్**



జనగామ జిల్లా/రఘునాథపల్లి/(అక్షరం న్యూస్)అక్టోబరు 08: మండలంలోని కోమల్ల పశు వైద్యశాలను జిల్లా పశుసంవర్ధక శాఖ ఏడి అశోక్ గురు వారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పశువులు, గొర్రెలు మేకలకు వివిధ వ్యాధులకు సంబంధించిన వ్యాక్సిన్లను సకాలంలో వేశారా.. లేదా అని... పలువురిని అడిగి తెలుసుకున్నారు. వ్యాక్సినేషన్, మందులు పంపిణీ చేసిన వివరాలకు సంబంధించిన రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువులు, గొర్రెలు, మేకలకు వర్షాకాలంలో సంక్రమించే వ్యాధుల పట్ల రైతులకు అవగాహన కల్పించాలని, పశు వైద్యశాలలో రైతులకు అందుబాటులో ఉండాలని సూచించారు. కార్యక్రమంలో పశు వైద్యాధికారి యస్.కె. అసిఫా పాల్గొన్నారు.

పోషణ మాస సంబరాలు ..



ఖమ్మం/వైరా అక్టోబర్ 9 (అక్షరం న్యూస్)

వైరా మున్సిపాలిటీ పరిధిలో గల రైతు వేదిక నందు జరిగిన పోషణ మాసం సంబరాలు పట్టణ, మండల స్థాయి లో ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా డి డబ్ల్యు ప్రమీల, సీడీపీఓ కృష్ణశ్రీ, వారి యొక్క మంచి సందేశాలు ఇచ్చి గర్భవతులకు 1000రోజుల ప్రాముఖ్యతను వివరించారు అనీమియా గురించి, అనుబంధ పోషకాహారం గురించి, 6నెలల పిల్లలకు అన్నప్రాసన, 3సం నిండిన పిల్లలకు అక్షరాభ్యాసం చేయడం జరిగినది. అలాగే 9 మంది గర్భిణులకు సీమాంతాలు చేయడం జరిగింది..ఈ కార్యక్రమానికి మఖ్య అతిధులుగా మున్సిపల్ చైర్మన్ కాపా చంద్రకళ, పోషణ అభియాన్ డీసీ బాబు, సూపెర్వైసోర్స్ శ్రీలక్ష్మి,సరిత, అందరూ పోషణ అభియాన్ బీసీ గరుడహే స్టాఫ్ అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ పాల్గొన్నారు.

సాయి సేవా సమితిలో అన్నదానం



జ్యోతినగర్, ఎన్టీపీసీ అక్టోబర్ 8 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్: స్వర్గీయ ఘనశ్యామ్ రాటి జన్మదినాన్ని పురస్కరించుకొని ఎన్టీపీసీ మేడిపల్లి సెంటర్‌లోని సాయి సేవా సమితి వద్ద పేదలు, నిరుపేద పిల్లలకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మురళి మనోహర్, సురేష్ కుమార్, నట్వర్ రాఠీ కుటుంబ సభ్యులు పాల్గొని పేదలకు, పిల్లలకు భోజనం వడ్డించారు. స్వర్గీయ ఘనశ్యామ్ రాటి జ్ఞాపకార్థం సేవా కార్యక్రమం నిర్వహించడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సాయి సేవ సమితి నిర్వాహకులు విశ్వనాథ్ అశోక్ రెడ్డి రామచందర్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కదిలిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు..





ఖమ్మం/ తల్లాడ అక్టోబర్ 9 (అక్షరం న్యూస్)

ఓటు చోరీకి వ్యతిరేకంగా ఖమ్మం పట్టణంలో భారీ నిరసన.. కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ ను వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్..

ఈ నిరసన కార్యక్రమంలో వైరా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాపా. సుధాకర్ పాల్గొని మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని , రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడాలని, ఓటు హక్కులు పరిరక్షించాలని డిమాండ్ చేస్తూ ఏఐసీసీ, టిపిసిసి పిలుపుమేరకు గురువారం నాడు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలో భారీ ఎత్తున నిరసన ప్రదర్శన నిర్వహించారని "సేవ్ డెమోక్రసీ వీక్"-ఓటు బచావో, దేశ్ బచావో"నినాదం నిర్వహించిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పాటు వామపక్ష పార్టీలు, ఇతర ప్రజాస్వామ్య శక్తులకు చెందిన నాయకులు కార్యకర్త పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత, నిష్పక్షపాతత్వం ఓటర్ల హక్కుల పరిరక్షణ అత్యంత కీలకమని కాపా సుధాకర్ పేర్కొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థ పై ప్రజలకు నమ్మకం మరింత బలపడేలా ఎన్నికల వ్యవస్థ పని చేయాలని సూచించారు. కానీ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం తమకు ఇష్టం వచ్చినట్లు ఓటు హక్కు విషయంలో అక్రమాలు, అవకతవకలు చేస్తున్నారని నిజ నిజాలు ఏంటో భారత దేశ ప్రజలు చూస్తున్నారని ఇప్పటికైనా బిజెపి ప్రభుత్వం బుద్ధుని మార్చుకొని దేశ ప్రజలకి క్షమాపణ చెప్పి జ్ఞానేష్ కుమార్ ను వెంటనే రాజీనామా చేసి ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగం విలువలు కాపాడాలని కాపా.సుధాకర్ తెలియజేసినారు. పెవిలియన్ గ్రౌండ్ నుంచి జెడ్పి సెంటర్ లో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్దకు సాగిన ఈ నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం, సిపిఎం మాస్ లైన్, సిపిఎం ఎమ్మెల్ న్యూ డెమోక్రసీ, ఆమ్ ఆద్మీ, తెలంగాణ జన సమితి,సి సి ఏ నాయకులు కార్యకర్తలు జెండాలు చేత పట్టి నినాదాలు చేస్తూ ప్రదర్శన భారీ ఎత్తున చేసి విజయవంతం చేశారు.

పాలపాటి సాంబయ్య కుటుంబానికి సిపిఎం పార్టీ అండగా ఉంటుంది..





- **సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు బొంతు రాంబాబు**

ఖమ్మం/తల్లాడ అక్టోబర్ 9 (అక్షరం న్యూస్)

అంజనాపురం గ్రామానికి చెందిన సిపిఎం పార్టీ శాఖ సభ్యుడు కామ్రేడ్ పాలపాటి సాంబయ్య మృతి చెందడం పట్ల సిపిఎం పార్టీ నాయకులు, కార్యకర్తలు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.సాంబయ్య మృతి విషయం తెలుసుకున్న సిపిఎం పార్టీ డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి ఆయన మృతదేహంపై పార్టీ జెండాను కప్పి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాలపాటి సాంబయ్య పార్టీ నియమాలను ఎప్పుడూ తూచా తప్పకుండా పాటిస్తూ, నిబద్ధత కలిగిన కమ్యూనిస్టుగా చివరి వరకు సిపిఎం పార్టీలో కొనసాగారని అన్నారు. పార్టీ పట్ల ఆయన చూపిన నిబద్ధత, చేసిన సేవలను పార్టీ ఎన్నటికీ మరిచిపోదని తెలిపారు.పాలపాటి సాంబయ్య కుటుంబానికి సిపిఎం పార్టీ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని, కుటుంబానికి అండగా నిలుస్తుందని శీలం సత్యనారాయణ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం డివిజన్ నాయకులు తాత భాస్కరరావు, చలమల విట్టల్ రావు, అయినాల రామలింగేశ్వర రావు, నల్లమోతు మోహన్ రావు, పులి కృష్ణయ్య, కళ్యాణ కృష్ణయ్య, సత్తెనపల్లి నరేష్, షేక్ మస్తాన్, పులి వెంకట నరసయ్య, సాయిని ప్రకాష్ రావు, గుంటుపల్లి వెంకటయ్య, అనుమల కృష్ణయ్య, కుసులూరి గోపాలరావు, బోడ శ్రీను, అనుములు రమేష్, పాలవెల్లి ప్రసాద్ తదితరులు పాల్గొని పాలపాటి సాంబయ్య మృతదేహానికి నివాళులు అర్పించారు.

మొక్కజొన్న సాగుపై వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు..





ఖమ్మం/వైరా టౌన్ అక్టోబర్ 9 (అక్షరం న్యూస్)

వైరా మండలం సోమవరం ,తాటిపుడి గ్రామాలలో విత్తన మొక్కజొన్న (ఆడ, మగా సాగ చేసే రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మయాన్ మంజుఖాన్ మాట్లాడుతు యాసంగి విత్తన మొక్క జొన్న సాగా చేసే రైతులు ముందుగానే కంపెనీ ఆర్గనైజర్ల నుండి అగ్రిమెంట్ అనేది తప్పనిసరిగా తీసుకోవాలి అని సూచించారు. పంట వేసిన తరువాత నష్టం వస్తే అగ్రిమెంట్ అనేది రైతుకు భరోసాగా ఉంటుంది. ఎటువంటి ఆధారం లేకుండా పంట సాగ చేసి రైతులు ఇబ్బంది పడతారని తెలిపారు.రైతులు అందరూ తప్పనిసరిగా ఫార్మర్ రిజిష్టి చేయించుకోవాలి అని తెలియ జేసారు. ఈ కార్మ క్రమంలో సోమవరం కౌన్సిలర్ దొంతెబోయిన వెంకటేశ్వర్లు మాట్లాడుతు రైతులు వ్యవసాయ శాఖ సూచనలు పాటించి మొక్కజొన్ని సాన చేయాలి అని తెలిపారు. నీటి వసతిని చూసుకొని సాగు చేయాలని తెలియజేసారు. తాటిపూడి సర్పంచ్ జవ్వాజి అశ్విని మాట్లాడుతూ రైతులు యాసంగి మొక్కజొన్ని సాగ చేసే వారు అగ్రిమెంట్ తీసుకొని సాస చేయాలి లేదు అంటే నాటు మొక్కజొన్న వైపు మొగ్గుచూపాలి అని తెలియ జేసారు. నీటి సమపాయం దృష్టిలో పెట్టుకొని పండించాలి అని తెలియజేసారు. ఈ కార్మ్యక్రమంలో ఏఈఓ వెంపటి కీర్తి, కొల్లి హనుమంతురావు, మేడిశెట్టి కాష్, కామసాని రవి, కొల్లి శ్రీనివాసరావు, తాతా రామచందర్ రావు, జవ్వాజి నాగరాజు, జవ్వాజి వెంకటేశ్వరరావు, బండి కోటయ్య, బండి వెంకటేశ్వరరావు, తాతా భాస్కర్ రావు తాటిపుడి ఉపసర్పంచే షేక్. ఇస్మాయిల్ తదితర రైతులు పాల్గొన్నారు.



భాస్కర్ జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ ముత్యం

జనగామ జిల్లా /రఘునాథపల్లి/(అక్షరం న్యూస్)అక్టోబరు 08: జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ గా మండలంలోని నిడిగొండ గ్రామానికి చెందిన ముత్యం భాస్కర్ ను నియమిస్తున్నట్లు జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ చైర్మన్ వేముల మల్లేష్ గురువారం తెలిపారు. ఈ సందర్భం గా భాస్కర్ మాట్లాడుతూ తనపై వుంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండ కాంగ్రెస్ ను మరింత బలోపేతం చేయడానికి అంకిత భావంతో పని చేస్తానని అన్నారు. తన నియమాకానికి కృషి చేసిన నాయకులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు



ఓటు హక్కుపై దాడిని తిప్పికొడదాం

- రాజ్యాంగ వ్యవస్థల రక్షణకు సమిష్టిగా పోరాడదాం.
- పౌరుల ప్రాథమిక హక్కులను కాలరాస్తే చూస్తూ ఊరుకోం.
- సర్ ప్రక్రియ వెనుక దాగివున్న కుట్రలు బహిర్గతం చేయాలి.
- 'సర్'కు నిరసనగా ఇండియా కూటమి ఆధ్వర్యంలో కొత్తగూడెంలో భారీ ర్యాలీ.



భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / అక్టోబర్ 8 / అక్షరం న్యూస్–: : ప్రజాస్వామ్య వ్యవస్థలను నిర్వీర్యం చేసే పాలకుల అణచివేత చర్యలను ప్రజాతంత్ర శక్తులు ఐక్యంగా తిప్పికొట్టాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా పిలుపునిచ్చారు. సర్ ప్రక్రియను తక్షణమే నిలుపుదల చేయాలని, ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌ను భర్తరఫ్ చేయాలని,



అక్రమంగా తొలగించిన ఓట్లను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ, సిపిఎం, కాంగ్రెస్, న్యూ డిమోక్రసీ, మాస్ లైన్, జనసమితి పార్టీల ఆధ్వర్యంలో గురువారం జిల్లా కేంద్రంలోని ఓల్డ్ డిపో సెంటర్ నుంచి ప్రజాస్వామ్య పరిరక్షణ పాదయాత్ర నిర్వహించారు. అనంతరం రైల్వే స్టేషన్ సెంటర్లో జరిగిన బహిరంగ సభలో ఆయన ముఖ్య వక్తగా పాల్గొని ప్రసంగించారు. రాజ్యాంగం కల్పించిన పౌరుల ప్రాథమిక ఓటు హక్కును కాలరాసే విధంగా సాగుతున్న సర్ ప్రక్రియను వెంటనే నిలిపివేయాలన్నారు. వివాదం సుప్రీం కోర్టు పరిధిలో ఉండగా ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోవడం గర్హనీయమని, తొలగించిన అర్హుల ఓట్లను వెంటనే చేర్చకపోతే రాజీలేని ఉద్యమాలు నిర్మిస్తామని శ్రమజీవుల, పీడిత ప్రజల



కనీస రాజకీయ హక్కు అయిన ఓటును సర్ ప్రక్రియ ద్వారా కొల్లగొట్టే కుట్ర సాగుతోందని, పాలకవర్గాల అడుగులకు మడుగులొత్తుతూ పనిచేస్తున్న ఎన్నికల కమిషనర్‌ను పదవి నుంచి తొలగించడమే ప్రజాస్వామ్యానికి రక్ష అని పేర్కొన్నారు.కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు దేవి లక్ష్మి ప్రసన్న మాట్లాడుతూ..ప్రజాస్వామ్యానికి మూలస్తంభమైన ఓటు హక్కును నిర్వీర్యం చేసే కుట్రలను ప్రజాతంత్ర శక్తులు ఐక్యంగా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. చట్టబద్ధమైన నిబంధనలు పాటించకుండా ఏకపక్షంగా చేపట్టిన సర్ ప్రక్రియ



రాజ్యాంగ విరుద్ధమని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ అధికార పార్టీకి తొత్తుగా వ్యవహరిస్తూ ప్రజల హక్కులను హరిస్తున్నారని, ఆయనను వెంటనే విధుల్లోంచి తొలగించాలని డిమాండ్ చేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ..ఎన్నికల కమిషన్ నిష్పాక్షికతను కోల్పోయి ఏకపక్షంగా వ్యవహరించడం శోచనీయమన్నారు. అక్రమంగా అర్హుల ఓట్లను జాబితాల నుండి తొలగించడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనని విమర్శించారు. మేయర్ మూడ్ గణేష్, మాస్ లైన్, న్యూ డిమోక్రసీ, జనమితి నాయకులు కెచ్చల రంగారెడ్డి, గౌని నాగేశ్వర్ రావు, కవిత, దేవదానం మాట్లాడుతూ.. సాంకేతికత పేరిట సామాన్య పౌరుల ఓట్లను గల్లంతు చేయడం ముమ్మాటికీ ప్రజాద్రోహమేనని మండిపడ్డారు. దేశంలో ఎన్నికల నిర్వహణ అత్యంత పారదర్శకంగా జరగాల్సిన చోట, ఇలాంటి అనుమానాస్పద సర్వేలను తెరపైకి తేవడం దారుణమన్నారు. సుప్రీం కోర్టులోని కేసుల విచారణను పరిగణనలోకి తీసుకోకుండా మొండిగా ముందుకెళ్లడం పాలకుల అహంకారానికి నిదర్శనమని ధ్వజమెత్తారు. తక్షణమే ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌ను భర్తరఫ్ చేసి సమగ్ర న్యాయ విచారణ జరిపించాలని కోరారు. అక్రమ తొలగింపులకు గురైన ప్రతి ఒక్కరి ఓటును మళ్లీ జాబితాలో చేర్చేదాకా ప్రజా ఉద్యమాలను ఉధృతం చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నాగ సీతారాములు, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కల్లూరి వెంకటేశ్వరరావు, సిపిఎం రాష్ట్ర నాయకులు ఏజే రమేష్, సిపిఐ జిల్లా నాయకులు కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, కమటం వెంకటేశ్వరరావు, జి వీరాస్వామి, ఉప్పుశెట్టి రాహుల్, ఎస్ కె ఫహీమ్, ఎమ్మెల్ పార్టీల జిల్లా నాయకులు ముద్దా బిక్షం, తుపాకుల నాగేశ్వరరావు, సిపిఐ, సిపిఎం, కాంగ్రెస్, ఎమ్మెల్ పార్టీల నాయకులు అన్నవరపు సత్యనారాయణ, బ్రహ్మ చర్య, భూక్యా రమేష్, కొత్వాల శ్రీను, సిరిపురపు లలిత, మండే హన్మంతరావు, ఆళ్ల మురళి, ఉమర్, సీతారామయ్య, సారంగపాణి, జాటోత్ కృష్ణ, గోపాలరావు, అమర్లపూడి రాము స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



అణువిద్యుత్ రంగంలోకి ఎన్‌టీపీసీ...

- **2047 నాటికి 30 గిగావాట్ల సామర్థ్యం లక్ష్యం**

జ్యోతినగర్, ఎన్టీపీసీ అక్టోబర్ 8 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ : దేశంలో విద్యుత్ అవసరాలు పెరుగుతున్న నేపథ్యంలో ఎన్‌టీపీసీ అణువిద్యుత్ రంగంలో భారీగా విస్తరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. 2047 నాటికి 14 రాష్ట్రాల్లో మొత్తం 30 గిగావాట్ల అణువిద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని నెలకొల్పాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులో భాగంగా మధ్యప్రదేశ్, బీహార్, ఒడిశా రాష్ట్రాల్లో మూడు ప్రాంతాలను కొత్త అణువిద్యుత్ కేంద్రాల ఏర్పాటుకు గుర్తించినట్లు సమాచారం.ఒక్కో ప్రాంతంలో 2 నుంచి 4 గిగావాట్ల సామర్థ్యంతో అణువిద్యుత్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని ప్రతిపాదిస్తోంది. అధునాతన పీడన జల రియాక్టర్ సాంకేతికతను వినియోగించే అవకాశాలను పరిశీలిస్తోంది. అణువిద్యుత్ ద్వారా నిరంతర విద్యుత్ సరఫరాతో పాటు పునరుత్పాదక ఇంధన వనరుల నుంచి వచ్చే విద్యుత్‌లో హెచ్చుతగ్గులను సమతుల్యం చేయవచ్చని ఎన్‌టీపీసీ భావిస్తోంది.

ప్రత్యేక సంస్థల ద్వారా ప్రాజెక్టులు

అణువిద్యుత్ ప్రాజెక్టుల అభివృద్ధి కోసం ఎన్‌టీపీసీ పరమాణు ఊర్జా నిగమ్ లిమిటెడ్ అనే పూర్తి యాజమాన్య అనుబంధ సంస్థను ఏర్పాటు చేసింది. అలాగే రాజస్థాన్‌లోని 2,800 మెగావాట్ల మాహి బన్స్వారా అణువిద్యుత్ ప్రాజెక్టు అభివృద్ధిలో భాగస్వామిగా ఉన్న అనుశక్తి విద్యుత్ నిగమ్ లిమిటెడ్ ద్వారా కూడా అణువిద్యుత్ ప్రాజెక్టులను చేపడుతోంది. అధునాతన రియాక్టర్ సాంకేతికత, సాంకేతిక పరిజ్ఞాన బదిలీ, దేశీయ తయారీ సామర్థ్యాల పెంపుపై దృష్టి సారిస్తూ అంతర్జాతీయ సంస్థలతో సహకార అవకాశాలను కూడా పరిశీలిస్తోంది.



స్వచ్ఛ ఇంధనంపై దృష్టి

ప్రస్తుతం బొగ్గు, గ్యాస్, జల, సౌర, పవన విద్యుత్ రంగాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఎన్‌టీపీసీ భవిష్యత్‌లో అణు, పునరుత్పాదక ఇంధనం, శక్తి నిల్వ రంగాల్లోనూ విస్తరించేందుకు ప్రణాళికలు రూపొందిస్తోంది. 2032 నాటికి 60 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని సాధించడంతో పాటు బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టం, పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులపై దృష్టి సారిస్తోంది.భారతదేశం 2070 నాటికి నికర సున్నా ఉద్గారాల లక్ష్యాన్ని సాధించేందుకు అణువిద్యుత్ కీలకంగా మారనున్న నేపథ్యంలో ఎన్‌టీపీసీ చేపడుతున్న ఈ విస్తరణకు ప్రాధాన్యం ఏర్పడింది. దేశ విద్యుత్ అవసరాలను తీర్చడంతో పాటు స్వచ్ఛమైన, నిరంతర విద్యుత్ ఉత్పత్తిలో అణుశక్తి భవిష్యత్‌లో కీలక పాత్ర పోషించనుంది.

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోమధ్యాహ్న

భోజనాన్ని పరిశీలించిన.. సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు





ఖమ్మం/తల్లాడ టౌన్ అక్టోబర్ 8 (అక్షరం న్యూస్)

తల్లాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని తల్లాడ గ్రామ సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు స్వయంగా భోజనం వడ్డించి , వారితో కలిసి భోజనం చేశారు. భోజనం నాణ్యత, రుచి, వడ్డింపు విధానాన్ని పరిశీలించి సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యమే ప్రథమ ప్రాధాన్యత అన్నారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటేనే చదువుపై పూర్తిస్థాయిలో దృష్టి సారించి విద్యలో రాణించగలరని తెలిపారు. మధ్యాహ్న భోజనంలో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని, భోజన తయారీ సమయంలో పరిశుభ్రతను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికాహారం అందేలా ఉపాధ్యాయులు, సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. విద్యార్థుల ఆరోగ్యం, విద్యాభివృద్ధికి గ్రామపంచాయతీ తరఫున అవసరమైన సహకారం అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

అనంతరం విద్యార్థులతో సర్పంచ్ ముచ్చటించి వారి చదువు, పాఠశాలలోని అవసరాలు, ఎదు ర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత స్థాయికి ఎదిగి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ

కార్యక్రమంలో ఉపసర్పంచ్ కర్నాటి లక్ష్మారెడ్డి, నాయకులు జి.వి.ఆర్., ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



ఒక్కసారి ఆలోచిస్తే.. సైబర్ మోసాలకు చెక్ ..

- **పోలీస్ కమిషనర్ సునీల్ దత్**

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 9 (అక్షరం న్యూస్)

ఒక్కసారి ఆలోచిస్తే.. సైబర్ నేరాలకు చెక్ పెట్టవచ్చని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు.జాతీయ సైబర్ సెక్యూరిటీ అవగాహన కార్యక్రమాలలో భాగంగా భారత ప్రభుత్వం, కేంద్ర హోంశాఖ ఆదేశాల మేరకు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో ప్రజలకు సైబర్ భద్రతపై విస్తృత అవగాహన కల్పించేందుకు రాష్ట్రవ్యాప్తంగా అక్టోబర్ మాసంలో నిర్వహిస్తున్న "పాజ్ ఫర్ సేఫ్టీ -- థింక్ - వెరిఫై..." అనే నినాదంతో రూపొందించిన పోస్టర్లను పోలీస్ కమిషనర్ కార్యాలయంలో బుధవారం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ప్రారభించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. ప్రస్తుత డిజిటల్ యుగంలో సైబర్ నేరాలు వివిధ రూపాల్లో జరుగుతున్నాయని, ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించడం ద్వారా అనేక మోసాలను ముందుగానే నివారించవచ్చని తెలిపారు.తెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, మెసేజ్‌లు, ఈ-మెయిల్స్, సోషల్ మీడియా లింక్‌లను తొ ం ద ఁ ర ఁ ప డి న వ ు ్మ వ ద ్ద ని సూచించారు. ా్యూ, ాxచీ, జఎఎ, పాస్‌వర్డ్‌లు, బ్యాంక్ ఖాతా వివరాలు, వ్యక్తిగత సమాచారాన్ని ఎవరికీ వెల్లడించవద్దని హెచ్చరించారు.ఏదైనా అనుమానాస్పద లింక్ లేదా మెసేజ్ వచ్చినప్పుడు వెంటనే స్పందించకుండా "ూఖబంవ -- ుష్ట్రఱఅవ -- ఎవతీఱటవ"("ఆగండి -- ఆలోచించండి -- ధృవీకరించండి... సైబర్ మోసాలకు చెక్ పెట్టండి)సూత్రాన్ని పాటించాలని సూచించారు. పెట్టుబడులు, ఉద్యోగాలు, రుణాలు, బహుమతులు, డిజిటల్ అరెస్టులు, ఖ్‌జ అప్‌డేట్ తదితర పేర్లతో జరిగే మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.



సైబర్ మోసానికి గురైనట్లయితే ఆలస్యం చేయకుండా వెంటనే 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌కు సమాచారం అందించాలని, అలాగే నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేయాలని పోలీస్ కమిషనర్ సూచించారు. "తొందరపాటు నిర్ణయం సైబర్ మోసానికి దారితీయవచ్చు.. ఒక్కసారి ఆగి ఆలోచించి, ధృవీకరించిన తర్వాతే స్పందించండి" అనే సందేశాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు అక్టోబర్ నెలంతా పాఠశాలలు, కళాశాలలు,మార్కెట్లు, అపార్ట్‌మెంట్, సంఘాలు, రవాణా కేంద్రాలు, ప్రజలు అధికంగా రాకపోకలు సాగించే ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాల ద్వారా ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లనున్నారు. కార్యక్రమంలో సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఏసీపీ ఫణిందర్, సిబ్బంది పాల్గొన్నారు.

5వ వార్డులో ఉచిత రక్తపోటు, మధుమేహ పరీక్షలు

- సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు ఆధ్వర్యంలో వైద్య శిబిరం..



ఖమ్మం/తల్లాడ టౌన్ అక్టోబర్ 8 (అక్షరం న్యూస్)

గ్రామసభలో ప్రజలు కోరిన మేరకు తల్లాడ మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని 5వ వార్డులో సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రజా ఆరోగ్య శాఖ సహకారంతో గురువారం ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ప్రత్యూష ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది ప్రజలకు రక్తపోటు, మధుమేహ పరీక్షలు నిర్వహించి ఆరోగ్యంపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు మాట్లాడుతూ గ్రామసభలో ప్రజలు కోరిన ఆరోగ్య పరీక్షలను 5వ వార్డులో నిర్వహించడం సంతోషకరమన్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు గ్రామపంచాయతీ తరపున అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు. ప్రజలు తమ ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేయకుండా క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.డాక్టర్ ప్రత్యూష మాట్లాడుతూ రక్తపోటు, మధుమేహం వంటి సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించడం ద్వారా తగిన వైద్య సలహాలు, చికిత్స పొందవచ్చని తెలిపారు. ప్రజలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో 5వ వార్డు సభ్యురాలు గుంటుపల్లి కుమారి, సొసైటీ డైరెక్టర్ రాజశేఖర్ రెడ్డి, సహాయక నర్సులు, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎం మారి, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

కొడవటిమెట్ట గ్రామం టిబి(క్షయ) వ్యాధి లేని గ్రామంగా ఎంపికయింది..

- ప్రశంసా పత్రం అందుకున్నరెడ్డిగూడెం సర్పంచ్ మోదుగు తిరుమల్ రావు



ఖమ్మం/తల్లాడ అక్టోబర్ 9 (అక్షరం న్యూస్)

కేంద్ర ప్రభుత్వం చేపట్టిన టీబీ ముక్తా భరత్ అభియాన్ లో భాగంగా గురువారం ఖమ్మం జిల్లా కలెక్టరేట్లో జరిగిన కార్యక్రమంలో జిల్లా అధికారులు మరియు వైద్య అధికారులు గ్రామ సర్పంచ్ మోదుగు తిరుమల్ రావు వారికి చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందజేశారు. గ్రామంలో టిబి వ్యాధి నివారణకు పాలకవర్గం, ఆశ వర్కర్, ఏఎన్ఎం , వైద్య సిబ్బంది చేసిన కృషికి ఈ అవార్డు లభించింది. రెడ్డిగూడెం గ్రామ సర్పంచ్ మోదుగు తిరుమల రావు గ్రామ ప్రజల్లో అవగాహన కల్పించి ఎప్పటికప్పుడు క్లీనింగ్ చేయటం వల్ల ఈ విజయం సాధ్యమైంది.ఈ సందర్భంగా మన గ్రామాన్ని టిబి రహిత గ్రామంగా తీర్చిదిద్దడానికి సహకరించినప్రతి ఒక్కరికి ధన్యవాదాలు. గ్రామ సర్పంచ్భవిష్యత్తులో కూడా గ్రామాన్ని ఆరోగ్యంవంతమైన గ్రామంగా ఉంచుతామని తెలిపారు.

ఎస్సీ ఏ--బీ హాస్టల్‌ను సందర్శించిన నరేష్ సక్కర్లవార్



మద్నూర్ / అక్టోబర్ 08 (అక్షరం న్యూస్ -- కామారెడ్డి):

మద్నూర్ గ్రామపంచాయతీ 6వ వార్డు సభ్యుడు నరేష్ సక్కర్లవార్ గురువారం ఉదయం 8 గంటలకు మద్నూర్‌లోని ఎస్సీ ఏ--బీ హాస్టల్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా హాస్టల్‌లో విద్యార్థులకు అందుతున్న వసతి, భోజనం, చదువుకునే పరిస్థితులు తదితర అంశాలను పరిశీలించారువిద్యార్థుల చదువు, వసతి సౌకర్యాలపై ఆరా.. విద్యార్థులకు పలు సూచనలు ఇవ్వడం జరిగింది.విద్యార్థులతో నేరుగా మాట్లాడిన నరేష్.. హాస్టల్‌లో మెనూ ప్రకారం భోజనం అందుతున్న తీరు, భోజనం నాణ్యత, విద్యార్థుల ఆరోగ్యం తదితర విషయాలపై ఆరా తీశారు. అలాగే విద్యార్థులు చదువుపై ఏ విధంగా దృష్టి సారిస్తున్నారు, రోజువారీగా చదువుకునేందుకు కేటాయిస్తున్న సమయం తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా విద్యార్థులకు నరేష్ పలు సూచనలు, సలహాలు అందించారు. విద్యార్థులు క్రమశిక్షణతో ఉంటూ ప్రతిరోజూ నిర్దీత సమయాన్ని చదువుకు కేటాయించాలని సూచించారు. చదువును నిర్లక్ష్యం చేయకుండా లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకు సాగాలని, ఉన్నత విద్యను అభ్యసించి మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని తెలిపారు.అలాగే హాస్టల్‌లో ఏవైనా సమస్యలు ఉంటే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించేందుకు తన వంతు సహకారం అందిస్తానని నరేష్ సక్కర్లవార్ తెలిపారు. విద్యార్థుల సంక్షేమం, విద్యాభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు.

జుక్కల్‌లో తెలంగాణ రాజ్యాధికార పార్టీలోకి భారీగా చేరికలు

- బీసీల రాజ్యాధికారమే లక్ష్యంగా ముందుకు: తీన్మార్ మల్లన్న



మద్నూర్ / అక్టోబర్ 08 (అక్షరం న్యూస్ -- కామారెడ్డి):

బీసీలకు రాజ్యాధికారమే లక్ష్యంగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ ముందుకు సాగుతోందని పార్టీ అధినేత, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అన్నారు. జుక్కల్ నియోజకవర్గానికి చెందిన వివిధ రాజకీయ పార్టీల నాయకులు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు కలిపి సుమారు 30 మంది తెలంగాణ రాజ్యాధికార పార్టీలో చేరారు. నియోజకవర్గ ఇంచార్జి జాదవ్ ఈశ్వర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ చేరికల కార్యక్రమంలో తీన్మార్ మల్లన్న వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.

ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ.. తెలంగాణ జనాభాలో సింహభాగంగా ఉన్న బీసీలకు అన్ని రంగాల్లో, ముఖ్యంగా రాజకీయాల్లో తగిన ప్రాతినిధ్యం దక్కడం లేదని అన్నారు. బీసీల ఆత్మగౌరవం, సామాజిక న్యాయం, అణగారిన వర్గాల హక్కుల కోసం తమ పార్టీ నిరంతరం పోరాడుతుందని తెలిపారు.బీసీల రాజ్యాధికారమే లక్ష్యంగా, ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన అజెండాగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ పనిచేస్తోందని మల్లన్న పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేస్తూ ప్రజా సమస్యలపై పోరాటాలను కొనసాగిస్తామని అన్నారు.అనంతరం ఆజాద్ మాట్లాడుతూ.. బీసీల అభ్యున్నతి, హక్కుల సాధన కోసం తీన్మార్ మల్లన్న నాయకత్వంలో పార్టీని జుక్కల్ నియోజకవర్గంలో మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. అణగారిన వర్గాల గొంతుకగా నిలుస్తూ ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తామని, పార్టీని బలోపేతం చేయడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ బందారపు నర్సయ్య గౌడ్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పటేల్ వనజక్క, రాష్ట్ర కోఆర్డినేటర్ లింగం యాదవ్, గతంలో ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసిన రాజు ముదిరాజ్, పార్టీలో చేరిన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సింగరేణిలో ఇక ముఖ గుర్తింపుతోనే హాజరు


- 12వ తేదీ నుంచి కార్మికుల ఇన్, ఔట్ నమోదు

జ్యోతినగర్, ఎన్టీపీసీ అక్టోబర్ 8 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ :

సింగరేణి సంస్థలో కార్మికుల హాజరు నమోదుకు నూతన విధానం అమల్లోకి రానుంది. ఇప్పటివరకు గనుల్లోని మాన్వే వద్ద కార్మికులు తమ నంబర్ చెప్పగా, క్లర్క్ కంప్యూటర్ షాప్ సిస్టం లో నమోదు చేసే విధానంలో ఇన్, ఔట్ హాజరు నమోదు చేస్తున్నారు. కొన్ని విభాగాల్లో వేలిముద్ర ఆధారిత హాజరు విధానం కొనసాగుతోంది. ఇకపై వీటికి బదులుగా ముఖ గుర్తింపు వ్యవస్థ (ఎఫ్ఆర్ఎస్) ద్వారా హాజరు నమోదు చేయనున్నారు.సింగరేణి కొత్తగూడెం కార్పొరేట్ పరిధిలో పనిచేస్తున్న అధికారులు, ఎన్‌సీడబ్ల్యూఏ ఉద్యోగులందరికీ ముఖ గుర్తింపు వ్యవస్థ ద్వారా ఇన్, ఔట్ హాజరు నమోదు చేయాలని సివిల్ ఇంజినీరింగ్ విభాగం తాజాగా నోటీసు జారీ చేసింది. ఈ నెల 12వ తేదీ నుంచి ఎఫ్ఆర్ఎస్ ద్వారా నమోదైన హాజరే పరిగణనలోకి తీసుకోనున్నట్లు పేర్కొంది.కొత్త విధానంలో ఉద్యోగులు ఎఫ్ఆర్ఎస్ వద్ద ముఖాన్ని చూపించి ఇన్, ఔట్ హాజరు శాప్ లో నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. దీంతో మాన్వే వద్ద నంబర్లు చెప్పి క్లర్క్ ద్వారా హాజరు నమోదు చేసే పాత విధానానికి క్రమంగా ముగింపు పలకనున్నారు. అలాగే వేలిముద్ర ఆధారిత హాజరు స్థానంలోనూ ముఖ గుర్తింపు సాంకేతికతను వినియోగించనున్నారు.ఇప్పటికే సింగరేణి సంస్థలో ఆధునిక సాంకేతికతతో హాజరు, ఉద్యోగుల వివరాల నమోదు ప్రక్రియను మరింత పారదర్శకంగా, కచ్చితంగా నిర్వహించే దిశగా చర్యలు కొనసాగుతున్నాయి. ఎఫ్ఆర్ఎస్ అమలుతో ఉద్యోగుల ఇన్, ఔట్ సమయాల నమోదు మరింత కచ్చితంగా జరిగే అవకాశం ఉంది.ఫేస్ రిజిస్ట్రేషన్ కోసం అవసరమైన వివరాలను ఉద్యోగులు హెడ్ ఆఫీస్ ఐటీ విభాగంలో నమోదు చేయించుకోవాలని అధికారులు సూచించారు. 12వ తేదీ నుంచి మాన్యువల్ హాజరు నమోదు విధానం నిలిపివేయనున్నట్లు నోటీసులో స్పష్టం చేశారు.

భూపాలపట్నం నుండి వెదురుగట్ట నూతన బ్రిడ్జి నిర్మాణానికి 157 లక్షల రూపాయల నిధుల మంజూరు

- నిధులు మంజూరు చేయించిన చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం



చొప్పదండి/ కరీంనగర్, అక్టోబర్ 08 (అక్షరం న్యూస్)

చొప్పదండి మండలంలోని భూపాలపట్నం నుండి వెదురుగట్ట వెళ్ళు దారిలో ఉన్న శిథిలావస్థకు చేరి కుంగిపోయిన బ్రిడ్జి స్థానంలో నూతన బ్రిడ్జి నిర్మాణానికి 157 లక్షల రూపాయల నిధులను చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం మంజూరు చేయించినట్టు మండల కాంగ్రెస్ అధ్యక్షులు, చొప్పదండి సింగిల్ విండో చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించి నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే గారికి కృతజ్ఞతలు తెలుపుతూ రాబోవు రోజుల్లో వారి నాయకత్వంలో మండలం మరింత అభివృద్ధి చెందుతుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

వయోవృద్ధుల ఆరోగ్యం, సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలి

- జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



మద్నూర్ / అక్టోబర్ 08(అక్షరం న్యూస్ – కామారెడ్డి)

కామారెడ్డి: అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా సీనియర్ సిటిజన్స్ ఫోరమ్ ఆధ్వర్యంలో వయోవృద్ధుల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ముఖ్య అతిథిగా హాజరై వయోవృద్ధులను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ సందర్భంగా 80 సంవత్సరాలు మరియు అంతకంటే ఎక్కువ వయస్సు కలిగిన వయోవృద్ధులను ప్రత్యేకంగా సత్కరించారు. జిల్లా కలెక్టర్ శాలువాలు కప్పి వారిని ఘనంగా సన్మానించారు.వయోవృద్ధుల అనుభవం, జ్ఞానం సమాజానికి ఎంతో విలువైనది సమాజ నిర్మాణంలో వయోవృద్ధులు అందించిన సేవలు, వారి అనుభవాలు, జ్ఞానాన్ని కొనియాడారు. వయోవృద్ధులకు గౌరవం, ఆప్యాయత కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ, వయోవృద్ధులు తమ ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు ప్రతిరోజూ క్రమం తప్పకుండా నడక, యోగా, తగిన వ్యాయామాలు చేయాలని సూచించారు. వయస్సు పెరిగే కొద్దీ ఆరోగ్యంపై మరింత శ్రద్ధ వహిస్తూ సమతుల్య ఆహారం తీసుకోవాలని, వైద్యుల సూచనలను పాటించాలని తెలిపారు. శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతతకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.వయోవృద్ధుల అనుభవం, జ్ఞానం సమాజానికి ఎంతో విలువైనదని, వారి సూచనలు యువతకు మార్గదర్శకంగా నిలుస్తాయని కలెక్టర్ పేర్కొన్నారు. వయోవృద్ధుల సంక్షేమం, ఆరోగ్యం, భద్రతతో పాటు వారు గౌరవప్రదమైన జీవితం గడిపేలా అవసరమైన సహకారం అందించాల్సిన బాధ్యత సమాజంలోని ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.వయోవృద్ధుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను సద్వినియోగం చేసుకునేలా వారికి అవసరమైన అవగాహన కల్పించాలని అధికారులను సూచించారు.కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి, మున్సిపల్ వైస్ చైర్మన్ గోదావరి, పున్న రాజేశ్వర్, రాజన్న, జిల్లా సంక్షేమ అధికారి వెంకటేష్, జిల్లా సీనియర్ సిటిజన్స్ ఫోరమ్ ప్రతినిధులు, వయోవృద్ధులు తదితరులు పాల్గొన్నారు.కార్యక్రమంలో వయోవృద్ధులు ఉత్సాహంగా పాల్గొని తమ అనుభవాలను పంచుకున్నారు. వయోవృద్ధుల పట్ల సమాజంలో గౌరవం, ఆప్యాయత, బాధ్యత మరింత పెంపొందించాల్సిన అవసరం ఉందని కార్యక్రమంలో పాల్గొన్న వారు పేర్కొన్నారు.వయోవృద్ధుల సేవలను గుర్తించి, వారిని సత్కరించి నిర్వహించిన ఈ కార్యక్రమం ఆహ్లాదకర వాతావరణంలో విజయవంతంగా ముగిసింది.

భవనం పై అంతస్తు నుంచి దూకి వ్యక్తి ఆత్మహత్య



చొప్పదండి/ కరీంనగర్,అక్టోబర్ 08 (అక్షరం న్యూస్)

కరీంనగర్ జిల్లా చొప్పదండి ప్రాంతానికి చెందిన బోడిగే మల్లయ్య (67) అనే వ్యక్తి భవనం పై అంతస్తు నుంచి దూకి ఆత్మహత్య చేసుకున్న ఘటన గురువారం తెల్లవారుజామున చోటుచేసుకుందని చొప్పదండి పోలీసులు తెలిపారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, మల్లయ్య గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నాడు.రాత్రి భోజనం అనంతరం సుమారు 11 గంటల సమయంలో తన గదిలో నిద్రించేందుకు వెళ్లాడు. అనంతరం గురువారం రోజున తెల్లవారు జామున సుమారు 3.10 గంటల సమయంలో శబ్దం వినిపించడంతో కుటుంబ సభ్యులు బయటకు వచ్చి చూడగా, మల్లయ్య భవనం కింద తీవ్ర గాయాలతో పడి మరణించడం జరిగిందని తెలిపారు.మల్లయ్య అనారోగ్య సమస్యల కారణంగా మనస్తాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడ్డాడని కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడి కుమారుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఢిల్లీ ఘటనపై భగ్గుమన్న జుక్కల్: యన్. హెచ్ - 161పై కాంగ్రెస్ శ్రేణుల భారీ ధర్నా



మద్నూర్ /అక్టోబర్ 08(అక్షరం న్యూస్ – కామారెడ్డి)

ఢిల్లీలో కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీతో పాటు 'ఇండియా ' కూటమి ఎంపీలను పోలీసులు అదుపులోకి తీసుకోవడాన్ని నిరసిస్తూ కామారెడ్డి జిల్లా జుక్కల్‌లో కాంగ్రెస్ శ్రేణులు ఉవ్వెత్తున ఎగిసిపడ్డాయి. ఏఐసీసీ , టీపీసీసీ పిలుపు మేరకు కామారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్ సూచనలతో నియోజకవర్గంలో భారీ ఆందోళన కార్యక్రమం నిర్వహించారు.జుక్కల్ చౌరస్తాలో నల్లచొక్కాలతో నిరసనజుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు, డీసీసీ అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్ నాయకత్వంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో జుక్కల్ చౌరస్తా వద్దకు చేరుకుని యన్. హెచ్ -161 జాతీయ రహదారిపై ధర్నాకు దిగారు. నల్లచొక్కాలు ధరించి కేంద్ర ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తమ నిరసన తెలిపారు.ధర్నాలో ముఖ్య నేతలు మాట్లాడుతూ:ప్రజాస్వామ్య హక్కుల కాలరాపత: ప్రతిపక్ష నేతల గొంతు నొక్కడం ప్రజాస్వామ్య సూత్రాలకు విరుద్ధమని పేర్కొన్నారు.సుదీర్ఘ పోరాటం: ప్రజల హక్కులు, ఓటు హక్కు, పారదర్శకత కోసం కాంగ్రెస్ పార్టీ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తుందని హెచ్చరించారు.జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు: రాహుల్ గాంధీపై అనుసరించిన వైఖరిని ఖండిస్తూ జిల్లా వ్యాప్తంగా ఈ నిరసన జ్వాలలు కొనసాగుతాయని స్పష్టం చేశారు.ఈ నిరసనతో జుక్కల్ చౌరస్తా కాంగ్రెస్ నినాదాలతో మార్మోగగా, స్థానిక కాంగ్రెస్ శ్రేణుల ఐక్యతకు, పోరాట పటిమకు ఈ ఆందోళన నిదర్శనంగా నిలిచింది.

అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత

చొప్పదండి /కరీంనగర్, అక్టోబర్ 08 (అక్షరం న్యూస్)

చొప్పదండిలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న టీజీ22టీ2821 నెంబర్ గల ట్రాక్టర్‌ను ఎస్సై చీ రాజ్ కుమార్ ఆధ్వర్యంలోపట్టుకున్నారు. గర్రెపల్లి నుండి ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్నట్లు గుర్తించిన పోలీసులు ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకుని, సంబంధిత వ్యక్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

జమ్మికుంటలో వివాహిత అదృశ్యం

- **ఇంట్లో నిద్రిస్తున్న భర్తకు తెలియకుండా నగదు, వెండి, దుస్తులతో వెళ్లిపోయిన భార్య**



కరీంనగర్/జమ్మికుంట/అక్టోబర్ 08/అక్షరం న్యూస్: జమ్మికుంట గ్రామానికి చెందిన ఓ వివాహిత అదృశ్యమైన ఘటనపై పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పోలీసుల వివరాల ప్రకారం.. జమ్మికుంట గ్రామానికి చెందిన రేవెల్లి తిరుపతి, తండ్రి సత్తయ్య, వయసు 36 సంవత్సరాలు, తన భార్య రేవెల్లి దేవిక అలియాస్ రాణి, వయసు 28 సంవత్సరాలు,తో కలిసి నివసిస్తున్నాడు.ఈ క్రమంలో అక్టోబర్ 6వ తేదీన మధ్యాహ్నం సుమారు 3 గంటల సమయంలో తిరుపతి ఇంట్లో నిద్రిస్తున్నాడు. అదే సమయంలో అతని భార్య దేవిక ఇంట్లో ఉన్న అల్మారా నుంచి రూ.2 వేల నగదు, మూడు తులాల వెండి వస్తువులతో పాటు దుస్తులు తీసుకుని ఇంటి నుంచి వెళ్లిపోయినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.కొద్దిసేపటి తర్వాత నిద్రలేచిన తిరుపతి తన భార్య ఇంట్లో కనిపించకపోవడంతో చుట్టుపక్కల ప్రాంతాల్లో గాలించాడు. బంధువులు, తెలిసిన వారి వద్ద కూడా ఆరా తీసినప్పటికీ ఆమె ఆచూకీ లభించకపోవడంతో పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు ఆధారంగా పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి, అదృశ్యమైన దేవిక ఆచూకీ కోసం దర్యాప్తు చేపట్టారు.

సర్వాయి పాపన్న విగ్రహం వద్ద మెట్లు ఏర్పాటు చేయాలి

- **మున్సిపల్ కమిషనర్‌కు 29వ వార్డు కౌన్సిలర్ మాచర్ల రాజు వినతి**



కరీంనగర్/జమ్మికుంట/అక్టోబర్ 08/అక్షరం న్యూస్: జమ్మికుంట పట్టణంలోని సర్వాయి పాపన్న విగ్రహం వద్ద ప్రజల సౌకర్యార్థం మెట్ల నిర్మాణం చేపట్టాలని కోరుతూ 29వ వార్డు కౌన్సిలర్ మాచర్ల రాజు గురువారం మున్సిపల్ కమిషనర్ జి. మల్లికార్జున స్వామికి వినతిపత్రం అందజేశారు. సర్వాయి పాపన్న విగ్రహం వద్దకు నిత్యం వివిధ వర్గాల ప్రజలు, స్థానికులు, అభిమానులు, సామాజిక సంఘాల ప్రతినిధులు వస్తుంటారని, అయితే విగ్రహం వద్దకు చేరుకునేందుకు సరైన మెట్ల సౌకర్యం లేకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆయన కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు.విగ్రహం వద్ద మెట్లు ఏర్పాటు చేయడం ద్వారా ప్రజలకు సులభంగా చేరుకునే అవకాశం కలుగుతుందని, ముఖ్యంగా జయంతి, వర్ధంతి, ఇతర ప్రత్యేక కార్యక్రమాల సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించే వారికి సౌకర్యంగా ఉంటుందని తెలిపారు. అలాగే వృద్ధులు, మహిళలు, విగ్రహం వద్దకు వెళ్లే సమయంలో ఇబ్బందులు పడకుండా మెట్ల నిర్మాణం ఎంతో అవసరమని పేర్కొన్నారు.ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని మున్సిపల్ అధికారులు స్థలాన్ని పరిశీలించి, వీలైనంత త్వరగా మెట్ల నిర్మాణానికి చర్యలు చేపట్టాలని కౌన్సిలర్ మాచర్ల రాజు కోరారు. పట్టణ అభివృద్ధిలో భాగంగా ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు.కమిషనర్ జి. మల్లికార్జున స్వామికి వినతిపత్రం అందజేసిన అనంతరం సమస్యను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని కౌన్సిలర్ మాచర్ల రాజు కోరారు.

రాం రెడ్డిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే



మద్నూర్ / అక్టోబర్ 08 (అక్షరం న్యూస్ -- కామారెడ్డి):

బిచ్కుంద మండలం బండారెంజల్ గ్రామానికి చెందిన సొసైటీ, మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ రాం రెడ్డిని జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే పరామర్శించారు.రాం రెడ్డి ఇటీవల కంటి ఆపరేషన్ చేయించుకుని ఆరోగ్యంగా ఇంటికి చేరుకున్న విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే ఆయన నివాసానికి వెళ్లారు. ఈ సందర్భంగా రాం రెడ్డి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు.అనంతరం రాం రెడ్డితో కొద్దిసేపు మాట్లాడి, ఆరోగ్యంపై తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తన పరామర్శకు వచ్చిన హన్మంత్ షిండేకు రాం రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సిరిపురం మేజర్ కు సీతారామ జలాలు విడుదల

చేసిన ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్



ఖమ్మం/తల్లాడ అక్టోబర్ 8 (అక్షరం న్యూస్)

తెలంగాణ రాష్ట్రంలో రైతులందరికి అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. గురువారం తల్లాడ మండల పరిధిలోని అన్నారుగూడెం గ్రామంలో సీతారామ ప్రాజెక్టు ద్వారా విడుదలైన సాగర్ జలాలను అన్నారుగూడెం వద్ద ఆమె లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం కోటి ఎకరాలకు సాగునీరు అందిస్తామని ఊకదంపుడు ప్రసంగాలు చేసి ఒక్క ఎకరంకు కూడా సాగునీరు ఇవ్వలేదని ఎద్దేవ చేశారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వందలాది క్యూసెక్కుల నీటిని తీసుకొచ్చి రైతన్నలకు అందిస్తున్నట్లు వెల్లడించారు. ఇప్పటివరకు సాగర్ కాలువ మరమ్మత్తుల కారణంగా కొంత ఆలస్యమైనదని, ఇకనుంచి దండిగా సాగర్ జలాలు వస్తాయని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదేవిధంగా:- రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టబద్రులందరూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామ్ రెడ్డి సర్వోత్తమ రెడ్డికి అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. అన్నారుగూడెం గ్రామ అభివృద్ధికి ఇప్పటికే కోట్లాది రూపాలు నిధులు వెచ్చించామని, రానున్న రోజుల్లో సైడ్ డ్రైనేజీలు, స్మశాన వాటిక తదితర అభివృద్ధి పనులకు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యేను అన్నారుగూడెం గ్రామ శాఖ అధ్యక్షుడు తుమ్మలపల్లి రమేష్,గ్రామ మాజీ సర్పంచ్ మారెళ్ళ మమత, మల్లికార్జున్ రావు దంపతులు, జిల్లా నాయకులు మారెళ్ళ లక్ష్మణరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి గోవిందు శ్రీనివాసరావు, జిల్లా ఓబీసీ సెల్ ఉపాధ్యక్షుడు కోసూరి వెంకటేశ్వర రావు శాలువాలతో సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదలశాఖ అధికారులు డిఈ ఝాన్సీ, ఏఈఇఇ లుఎస్. అరుణ ,పి. సునీత, తల్లాడ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గొడుగునూరు లక్ష్మారెడ్డి ,ఎన్ ఎస్ పి అధికారులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా మండల గ్రామ నాయకులు కార్యకర్తలు రైతులు, అంగన్వాడి సిబ్బంది పంచాయతీ సిబ్బంది, కార్యకర్తలు పెద సంఖ్యలో పాల్గొన్నారు.

తల్లాడలో స్మార్ట్ కార్డులు పంపిణీ..

తల్లాడ పట్టణంలో నూతన స్మార్ట్ కార్డులను సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ చేతులమీదుగా పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి సన్నబియ్యం అందిస్తూ పేద వర్గాలకు అండగా ఉంటున్నామని తెలిపారు. ప్రజలు మరోసారి ఆదరించి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తహసిల్దార్ కరుణాకర్ రెడ్డి,సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దుండేటి వీరారెడ్డి, సొసైటీ చైర్మన్ దిరిశాల నరసింహారావు, జక్కంపూడి కిషోర్,జిల్లా కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు అడపా అనిల్ చౌదరి,మల్లవరం సర్పంచ్ కటిక కిరణ్ కుమార్,ఉపసర్పంచ్ గుజ్జలపూడి చింటూ,మాజీ ఉపసర్పంచ్ ఎర్రి నరసింహారావు, భూక్యా బాలకృష్ణ, భూక్యా అంజయ్య,జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సీతారామ.. సత్తుపల్లి ట్రంక్ పనులకు వేగం..

- **భూసేకరణ త్వరితగతిన పూర్తి చేయాలి..**
- **రైతులకు పరిహారం అందించాలి..**
- **నీటిపారుదల మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో**
- **మంత్రి తుమ్మల భేటీ..**
- **ప్రాజెక్టులు పూర్తయితే లక్షల ఎకరాలకు సాగునీరు.. పలు మండలాలకు తాగునీటి భరోసా**



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 9 (అక్షరం న్యూస్)

హైదరాబాద్: ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సాగునీటి అవసరాలను తీర్చడంతో పాటు రైతుల భూములను సస్యశ్యామలం చేసే లక్ష్యంతో చేపట్టిన సీతారామ ఎత్తిపోతల పథకం, సత్తుపల్లి ట్రంక్ పనులను వేగవంతం చేయాలని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు. ఈ మేరకు గురువారం నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో భేటీ అయి, ప్రాజెక్టుల పురోగతి, పెండింగ్ పనులు, భూసేకరణ, పైప్‌లైన్ నిర్మాణం తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. భూసేకరణ ప్రక్రియను త్వరగా పూర్తి చేసి, భూములు కోల్పోతున్న రైతులకు పరిహారం వెంటనే అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

సత్తుపల్లి ట్రంక్ పనులపైనా దృష్టి..

సత్తుపల్లి ట్రంక్ పనులను త్వరితగతిన పూర్తి చేయాల్సిన అవసరాన్ని మంత్రి తుమ్మల ప్రస్తావించారు. పెండింగ్‌లో ఉన్న భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు, భూములు కోల్పోతున్న రైతులకు పరిహారాన్ని వెంటనే విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని కోరారు. ఈ పనులు పూర్తయితే సత్తుపల్లి, వేంసూరు మండలాల పరిధిలో సాగు, తాగునీటి అవసరాలను తీర్చేందుకు అవకాశం ఏర్పడుతుందని వివరించారు.

రైతులకు ప్రయోజనం చేకూరేలా చర్యలు..

వర్షాభావ పరిస్థితులు ఎదురైనప్పుడు ఆయకట్టు రైతులకు సాగునీటి భరోసా కల్పించడంలో ఈ ప్రాజెక్టులు కీలక పాత్ర పోషిస్తాయని తుమ్మల పేర్కొన్నారు. సాగునీటి వనరులను సమర్థంగా వినియోగించుకునేలా పెండింగ్ పనులన్నింటినీ త్వరగా పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. సాగర్ ఆయకట్టు పరిధిలోని వైరా, లంకసాగర్ ప్రాంతాలకు సీతారామ ప్రాజెక్టు ద్వారా ఇటీవల నీటిని విడుదల చేసిన విషయాన్ని కూడా ప్రస్తావించారు.మంత్రి తుమ్మల విజ్ఞప్తులపై నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సానుకూలంగా స్పందించారు. ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ, పైప్‌లైన్, టన్నెల్ తదితర పనుల పురోగతిపై చర్చించారు. రైతులకు వీలైనంత త్వరగా సాగునీరు అందేలా పెండింగ్ పనులను వేగవంతం చేయడం, భూసేకరణ సమస్యలను పరిష్కరించడం కీలకమని ఈ సందర్భంగా స్పష్టమైంది.సీతారామ ఎత్తిపోతల పథకం సత్తుపల్లి ట్రంక్ పనులు పూర్తయితే ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పలు మండలాలకు సాగునీటి సౌకర్యం మెరుగుపడటంతో పాటు తాగునీటి అవసరాలకూ భరోసా లభించనుంది. ఈ నేపథ్యంలో పనుల వేగవంతం, భూసేకరణ పరిష్కారం, రైతులకు పరిహారం చెల్లింపులపై ప్రభుత్వం తీసుకునే చర్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

గోదావరిలో దూకిన యువకుడు సురక్షితం..

- **ఒడ్డుకు చేర్చిన సిఐ రాజు**
- **చికిత్స అనంతరం పోలీస్ స్టేషన్ కు తరలింపు..**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ భద్రాచలం అక్టోబర్ 8 (అక్షరం న్యూస్)

గత రాత్రి భద్రాచలం – సారపాక మధ్య గల బ్రిడ్జి నుంచి ఒక యువకుడు దూకగా... గురువారం తెల్లవారుజామున ప్రాణాలతో సురక్షితంగా బయటపడ్డాడు. వివరాలలోకి వెళితే... దుమ్ముగూడెం మండలం గోవిందపురం గ్రామానికి చెందిన జంపన్న అనే 20 సంవత్సరాల గల యువకుడు మద్యం మత్తులో బ్రిడ్జిపై నుంచి గోదావరిలో నదిలోకి దూకాడు. అదృష్టవశాత్తు బండరాళ్లు ఏమి తగలకుండా నీళ్లలో పడ్డాడు. అప్పటికే స్పృహ కోల్పోయిన జంపన్న గోదావరి ఉధృతికి కొట్టుకువెళ్లి మధ్యలో గల ఇసుక దీవిలో ఆగాడు. సుమారు రాత్రి రెండు గంటల సమయంలో మెలుకువ వచ్చి బిగ్గరగా అరుస్తుండగా.. చుట్టుపక్కల ప్రజలు పోలీసులకు సమాచారం ఇచ్చారు. సమాచారం అందుకున్న సిఐ సట్ల రాజు ఘటన స్థలానికి చేరుకొని గజ ఈతగాడు కరుకు ప్రసాద్ సహాయంతో యువకుడిని ఒడ్డుకు తీసుకుని వచ్చారు. చికిత్స కొరకు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి కు తరలించగా క్షేమంగానే ఉన్నట్లు వైద్యులు నిర్ధారించారు. యువకుడి మరల ఏమైన అఘాయిత్యానికి పాల్పడతాడనే ఉద్దేశంతో పోలీస్ స్టేషన్ కు తరలించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. కుటుంబ సభ్యులు రాగానే కౌన్సిలింగ్ ఇచ్చి పంపనున్నట్లు సిఐ సట్ల రాజు వెల్లడించారు. అర్ధరాత్రి అయినా సమయస్ఫూర్తితో క్షణాలు వ్యవధిలో స్పందించి యువకుడిని అదుపులోకి తీసుకున్న సీఐ రాజును పలువురు ప్రశంసించారు.

కల్లూరు మున్సిపాలిటీ పరిధిలో 2026-27 లైసెన్సు సంవత్సరానికి సంబంధించి

- **2బీ బార్ లైసెన్సుల మంజూరుకు నోటిఫికేషన్ జారీ...**
- **జిల్లా ప్రొహిబిషన్ ఉ ఎక్సైజ్ అధికారి జానయ్య**
- **రెండవ శనివారం, ఆదివారం సెలవు**
- **దినాల్లోనూ దరఖాస్తుల స్వీకరణ..**

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 8 (అక్షరం న్యూస్)

కల్లూరు మున్సిపాలిటీ పరిధిలో 2026-27 లైసెన్సు సంవత్సరానికి సంబంధించి 2బీ బార్ లైసెన్సుల మంజూరుకు నోటిఫికేషన్ జారీ చేయబడినట్లు ఖమ్మం జిల్లా ప్రొహిబిషన్ ఉ ఎక్సైజ్ అధికారి జానయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 2బీ బార్ లైసెన్సు దరఖాస్తుల స్వీకరణకు సంబంధించి ఈ నెల 10 వ తేదీ (రెండవ శనివారం), 11 వ (ఆదివారం) తేదీలు సాధారణ సెలవు దినాలు అయినప్పటికీ, దరఖాస్తుదారుల సౌకర్యార్థం తెలంగాణ ప్రొహిబిషన్ ఉ ఎక్సైజ్ కమిషనర్ ప్రత్యేక అనుమతితో ఖమ్మం జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి కార్యాలయంలో/సంబంధిత ఎక్సైజ్ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి, ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు తెలిపారు. దరఖాస్తుల స్వీకరణకు చివరి తేదీ ఈ నెల 12 కాగా, ఆఖరి రోజున కార్యాలయంలో రద్దీని నివారించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు అన్నారు.అర్హత కలిగిన అభ్యర్థులు నోటిఫికేషన్ నిబంధనల ప్రకారం అవసరమైన పత్రాలు, రుసుములు, ఇతర సంబంధిత వివరాలతో తమ దరఖాస్తులను నిర్ణీత గడువులోగా సమర్పించాలని సూచించారు. ఈ ప్రత్యేక కార్యదినాలలో దరఖాస్తుదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన సహకారం అందించాలని అధికారులను, సిబ్బందిని ఆదేశించినట్లు ప్రొహిబిషన్ ఉ ఎక్సైజ్ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Telangana. Printed at SUPHALA AKSHARAM Printers, RNI ref.no PRESS/2026/126/7878/00001375, e-mail: aksharamnewsts@gmail.com, Editor: SHAIK YACOOB PASHA, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609